WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఏప్రిల్ 4, 2024 | సంపుటి - 20 | సంచిక 204 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# రాధాకిషన్‌రావుకు 7రోజుల కస్టడీ




## ఫోన్ ట్యాపింగ్ కేసులో..

- చట్టవిరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల ప్రొఫైల్స్
- నిఘా పెట్టేందుకు కుట్రపన్నిన నిందితులు
- రిమాండ్ రిపోర్టులో పోలీసుల వెల్లడి

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గురువారం 4వ తేదీ నుంచి ఈనెల 10వ తేదీ వరకు పంజాగుట్ట పోలీసులు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన్ను ఏ4గా చేర్చారు.

హైదరాబాద్,ఏప్రిల్3(నినాదం న్యూస్):

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతో భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్ నుంచి రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు రాధాకిషన్‌రావు విచారణలో వెల్లడిరచారు. దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా రఘునందన్‌రావు, ఆయన బంధువుల నుంచి రూ.కోటి సీజ్ చేశామని అంగీకరించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చెందిన రూ.3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. 2016లో ఓ వర్గానికి చెందిన అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. 02




### చట్టవిరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల ప్రొఫైల్స్

ప్రైవేటు వ్యక్తుల ఫోన్లపై నిఘా పెట్టేందుకే నిందితులంతా కూడ బలుక్కొని కుట్ర పన్నారని పంజాగుట్ట పోలీసులు న్యాయస్థానానికి నివేదించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రణీత్‌రావుతో కలిసి భుజంగరావు, తిరుపతన్నలు చట్టవిరుద్ధంగా ప్రైవేటు వ్యక్తుల ప్రొఫైల్స్ రూపొందించారని, ఇది అధికార దుర్వినియోగం కిందికే వస్తుందన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కాదు..
# వాటర్ ట్యాప్‌పై దృష్టి

- తెలంగాణ వ్యాప్తంగా రోడ్డెక్కుతున్న మహిళలు
- గొంతెడుతున్నా పట్టించుకోని కాంగ్రెస్
- మిషన్ భగీరథ నిర్వహించడం చేతకావడం లేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్3 (నినాదం న్యూస్):

తెలంగాణలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో గొంతు ఎండి మంచినీళ్లు మహాప్రభో అని అంటున్నారని, చుక్క నీటికోసం అల్లాడుతున్నారని చెప్పారు. మహిళలు బిందెలు పట్టుకుని తిరగాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో నీటికోసం అల్లాడాల్సిన పరిస్థితి తలెత్తలేదని వెల్లడించారు. 02

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు

**తీర్పును నేడు ప్రకటించనున్న ధర్మాసనం**

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ను ఈడీ అరెస్టు చేసింది. దీనిని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యాజ్యాన్ని విచారించిన అనంతరం జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.




## ఖమ్మం కాంగ్రెస్‌లో
# ఎంపీ టికెట్ ముసలం



### టిక్కెట్ చిక్కుముడి విప్పేదెలా
### సీటు కోసం ముగ్గురు మంత్రుల పట్టు
### ఎటూ తేలని ఖమ్మం ఎంపి పంచాయితీ

02

ఖమ్మం,ఏప్రిల్3, (నినాదం న్యూస్):

ఖమ్మం కాంగ్రెస్‌లో ఎంపీ టికెట్ ముసలం పుట్టించింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తమ కుటుంబసభ్యులకు టికెట్ ఇప్పించుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీంతో జిల్లాకు చెందిన ఇతర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. ఎంపీ సీటు కూడా మంత్రుల కుటుంబాలకే ఇస్తే ఇక తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఖమ్మం లోక్‌సభ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయమై పీటముడి పడిరది. ఇది తేలడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. పార్టీలో చేరే సమయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇచ్చిన హామీ మేరకు ఆయన సోదరుడికి టికెట్ ఇవ్వాలని కొందరు, ప్రభుత్వంలో ముఖ్య స్థానాల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కాకుండా వేరొకరికి అవకాశమివ్వాలని మరికొందరు ప్రతిపాదిస్తున్న నేపథ్యంలో ఈ సీటుపై నిర్ణయం తీసుకోవడానికి మరో ఐదారు రోజులు పట్టవచ్చని తెలుస్తోంది.

## వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

**తిరువనంతపురంలో నామినేషన్ వేసిన శశిథరూర్**

**ప్రజాస్వామ్య పరిరక్షణలో కలసి రావాలని రాహుల్ పిలుపు**

**వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ**

తిరువనంతపురం,ఏప్రిల్3(నినాదం న్యూస్):

వయనడాలో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగేంత వరకూ తాను, 'ఇండియా' కూటమి సభ్యులంతా అవిశ్రాంత పోరాటం సాగిస్తామని రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. భరతమాత వాణిని అణిచివేసే విద్వేష, అవినీతి, తరువాయి 2లో..

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత ఎంపి శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు.



# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

- ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి మంటలు
- మేనేజర్ రవి సహా మరో ఆరుగురు మృత్యువాత
- సహాయక చర్యలు ముమ్మరం.. రంగంలోకి దిగిన ఫైరింజన్లు

సంగారెడ్డి, (నినాదం న్యూస్):

జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం రియాక్టర్ పేలి మంటలు భారీగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవితో పాటు మరో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులను బయటకు తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఎస్బీ పరిశ్రమలో మేనేజర్ గా చేస్తున్న రవి మృతి చెందినట్లు సమాచారం. ఇప్పటివరకూ ఏడుగురు వ్యక్తులు చనిపోగా, మరో 10 మంది వరకు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు పక్కనున్న మరో పరిశ్ర తరువాయి 2లో..

# వయనాడ్‌లో త్రిముఖ పోటీ

**రాహుల్‌కు గట్టి పోటీనిస్తున్న సిపిఐ, బిజెపి**

**సిపిఐ నుంచి అన్నీ రాజా.. బిజెపి నుంచి సురేంద్రన్ పోటీ**

తిరువనంతపురం,ఏప్రిల్3 (నినాదం న్యూస్):

కేరళలోని వయనాడ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. ఇక్కడ రాహుల్ వరుసగా రెండోసారి పోటీ చేస్తుండగా, ఆయనపై కేరళ బిజెపి అధ్యక్షుడు కె. సురేంద్రన్ పోటీకి దిగారు. మరోవైపు సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా భార్య అన్నీరాజా కూడా పోటీలో ఉన్నారు. దీంతో ముక్కోణపు పోటీ అనివార్యమయ్యింది. దేశమంతా కమ్యూనిస్టులు ఇండియా కూటమిలో ఉన్నా..ఇక్కడ మాత్రం కాంగ్రెస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో అమేథీకి బీటలువారిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్మించుకుంటున్న కొత్త కోట వాయనాడ్. గత సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో ఆయన కేంద్రమంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే వయనాడ్‌లో మాత్రం 4.31 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఈ నియోజకవర్గం నుంచే ఈసారి మళ్లీ పోటీ చేస్తున్నారు.




02



## ఢిల్లీ వెళ్లినప్పుడల్లా
# బీజేపీ పెద్దలకు కప్పం కట్టారా?

**అందుకే మమ్మల్ని అంటున్నారా**

**బీఆర్ ఎస్ నేతలపై ధ్వజమెత్తిన మంత్రి శ్రీధర్ బాబు**

**గెలుపు ఆకాశం ఉన్నందుకే అధిష్టానం గడ్డం వంశీకృష్ణకు టికెట్ ఇచ్చిందని వెల్లడి**

పెద్దపల్లి, ప్రతినిధి, ఏప్రిల్03 (నినాదం న్యూస్):

బీఆర్ఎస్ నేతలు ఢిల్లీ వెళ్లినప్పుడల్లా, ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ పెద్దలకు కప్పం కట్టారా? అని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. హైదరాబాద్ బేగంపేటలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వెళ్తే బీఆర్ఎస్ నేతలు కట్టు కథలు అల్లుతారని అన్నారు. తరువాయి 2లో..

## ఎండవేడితో పవన్‌కు తీవ్ర జ్వరం

**తెనాలి పర్యటన రద్దు.. జ్వరం తగ్గాక షెడ్యూల్ విడుదల**

గుంటూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తెనాలి పర్యటించాల్సిన పవన్ పర్యటన రద్దు అయింది.గత మూడు రోజులుగా పవన్ కల్యాణ్ జ్వరంతో బాధపడుతున్నారు. అయినా కొన్ని కార్యక్రమాల్లో పాల్గొనాల్సి వచ్చింది.

# వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

**మొదటిపేజీ తరువాయి**

అన్యాయ శక్తులపై జరుపుతున్న పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. నామినేషన్ వేయడానికి ముందు వయనాడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిపే పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజ్యాంగంపై దాడి జరుపుతున్న శక్తులెవరో ప్రజలందరికీ తెలుసునని బీజేపీపై విమర్శలు గుప్పించారు. హ్యూమన్`యానిమల్ కాన్ప్లిక్ట్‌తో సహా వయనాడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలలా అందుబాటులో ఉంటానని, వయనాడ్ సమస్యలను ఇప్పటికే దేశం, ప్రపంచం దృష్టికి తెచ్చానని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని, సీఎంకు లేఖలు సైతం రాశానని చెప్పారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ సమస్య అక్కడ్నించి ముందుకు కదలలేదన్నారు. అటు ఢల్లీ, ఇటు కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడితే అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కారమవుతాయని సూచించారు.

# ఢిల్లీ వెళ్లినప్పుడల్లా బీజేపీ పెద్దలకు కప్పం కట్టారా?

తరువాయి 2లో..

బీఆర్‌ఎస్ పార్టీ కేంద్రంలోని బీజేపీకి ' బి' టీమ్ గా పని చేసిందని, ప్రతి ఎన్నికల్లో మీరు ఢిల్లీ పెద్దలకు డబ్బులు పంపారా?అని ప్రశ్నించారు. మీరు డబ్బులు పంపారు కాబట్టే మమ్మల్ని అంటున్నారా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్‌ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రణాళిక లేకుండా నిధులు విచ్చలవిడిగా ఖర్చు చేసి ప్రయోజనం లేని పనులు చేశారని, మిషన్ భగీరథ తప్పుడు స్కీం అన్నారు. మిషన్ భగీరథ పథకానికి సోర్స్ పాయింట్ గోదావరి కృష్ణా జలాలన్నారు. రూ. 45 వేల కోట్లు ఖర్చు చేసినప్పుడు ప్రకృతి వైపరీత్యం వల్ల నెలకొన్న కరువు పరిస్థితుల్లో ఆ స్కీం ఉపయోగపడకపోతే ఎలాగన్నారు. గతంలో గ్రామాల్లో నెలకొల్పిననీటి పథకాలన్నీ లేకుండా చేసి కరవు పరిస్థితిలో ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిస్థితి తెచ్చారని విమర్శించారు. ఫోన్ ట్యాప్ వ్యవహారంలో బాధ్యులైన వారంతా బయటకు వస్తారని, విచారణ కొనసాగుతుందన్నారు. పదేళ్లలో అందరి ఫోన్లు టాప్ చేశారని, అందులో మీ వి కూడా ( విలేకరుల) ఫోన్లు కూడా ఉండవచ్చేమోనని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాప్ పై పత్రికల్లో వరుస కథనాలు విలేకరులకు సంబంధించిన అంశం అని, ఏ కథనాలైనా వారికున్న సమాచార మేరకు రాస్తారన్నారు. తాము చట్టాన్ని న్యాయాన్ని నమ్ముతామని, వాటికి లోబడి ప్రజలకు మేలు చేసే కార్యక్రమం చేస్తామన్నారు.

## గెలుపు అవకాశమున్నందుకే వంశీకృష్ణ కు టికెట్

పెద్దపల్లి ఎంపీ టికెట్ కోసం పలువురు నాయకులు ఆశించారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గెలుపు అవకాశమున్న గడ్డం వంశీకృష్ణకు టికెట్ ఇచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. శాస్త్రీయంగా సర్వే చేసి ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. టికెట్ రానివారు బాధపడడం సహజమని, వారికి పార్టీ న్యాయం చేస్తుందన్నారు. వంశీకృష్ణ కేంద్ర మాజీ మంత్రి వెంకట్ స్వామి మనవడిగా ప్రజలకు సుపరిచితుడన్నారు. కాకా కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు కనీస సౌకర్యాలు కల్పించా రన్నారు. యువతను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ అధిష్టానం వంశీకృష్ణకు అవకాశం కల్పించిందని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా వంశీకృష్ణ గెలుపు కోసం పనిచేస్తారన్నారు. ప్రజల కూడా వంశీకృష్ణను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు కోసం తామంతా మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో పనిచేస్తామని ఎమ్మెల్యేలు తెలిపారు. పకృతి వైపరీత్యం వరి పంటలు ఎండిపోతే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల్లో లబ్ధి కోసం రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన గతంలో మంత్రిగా ఉండి కూడా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, లక్ష్మణ్ కుమార్, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, ప్రేమ్ సాగర్ రావు, వివేక్, వినోద్, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

మకు వ్యాపించాయి. చుట్టుపక్కల వారిని సాధ్యమైనంత త్వరగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వారిని, మృతదేహాలను సంగారెడ్డిలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న సిబ్బంది ఫైరిరజన్లతో అక్కడికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కంపెనీలోపల ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయి అక్కడ భయానక వాతావరణం కనిపిస్తోంది.

# ఎండవేడితో పవన్‌కు తీవ్ర జ్వరం

ఇవాళ జ్వరం తీవ్రత ఎక్కువ కావడంతో హైదరాబాద్ తిరిగి వెళ్లిపోయారు. ఈ క్రమంలో బుధవారం తెనాలిలో జరగాల్సిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది. సాయంత్రం తెనాలిలో ర్యాలీ, సభల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. మంగళవారం ఇరవై కిలోమీటర్లు ఎండలో పవన్ పాదయాత్ర చేశారు. ఎండ వేడిమికి అస్వస్థతకు గురయ్యారు. ఇంకా పూర్తిగా జ్వరం తగ్గక పోవడంతో తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. మళ్లీ తేదీ, సమయం ప్రకటిస్తామని జనసేన నేతలు తెలిపారు. ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. అయినా లెక్క చేయకుండా పవన్ వారాహి విజయ భేరి యాత్ర నిర్వహిస్తున్నారు. ఆయన మండుటెండలో ఏకంగా 20 కిలో మీటర్ల పాటు పాదయాత్ర నిర్వహించారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. ఆయనకు విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పడంతో నేటి తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. జ్వరం తగ్గిన వెంటనే తిరిగి పర్యటన కొనసాగించనున్నారు. నాలుగు రోజుల క్రితమే అంటే పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలోనే పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది. అయినా లెక్కచేయక పర్యటనను కొనసాగించారు. ఇక ప్రస్తుతం ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతుండటంతో వైద్యుల సూచన మేరకు తన పర్యటనను రద్దు చేసుకున్నారు.



# రాధాకిషన్‌రావుకు 7రోజుల కస్టడీ



**మొదటిపేజీ తరువాయి**

తర్వాత ఆధారాలు మాయం చేయడంతో పాటు హార్డ్‌డిస్కుల వంటి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని, అందుకే నిందితులను అరెస్టు చేశామని విన్నవించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో గత నెల 23న భుజంగరావు, తిరుపతన్నలను పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మర్నాడు న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ప్రణీత్‌రావుతో కలిసి వీరిద్దరూ ప్రైవేటు వ్యక్తులపై నిఘా పెట్టినట్లు అంగీకరించారని అందులో పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబరు 4న నాగోల్‌లోని మూసీ వంతెన వద్ద హార్డ్‌డిస్కులను నదిలో వేసినట్లు ఈ కేసులో తొలుత అరెస్టయిన ప్రణీత్‌రావు మార్చి 21న అంగీకరించాడని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఆయన చెప్పిన చోట వెతికి పదుల సంఖ్యలో ధ్వంసమైన హార్డ్‌డిస్కులు ఉన్నాయి. నీటి అడుగు నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. మార్చి 22న ప్రణీత్‌రావును స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కార్యాలయానికి తీసుకెళ్లామని అక్కడ 12 ఆల్‌ఇన్‌వన్ సిస్టమ్స్, ఏడు సీపీయూలు, ఒక ల్యాప్‌టాప్, ఒక మానిటర్ స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. హార్డ్‌డిస్కులను కత్తిరించినప్పుడు తెల్లటి అల్యూమినియం పొడి పడిరదని దాన్ని ఎలక్ట్రీషియన్ గదిలో గుర్తించి సేకరించినట్లు వివరించారు. ఎస్ఐబీ కార్యాలయం వెనక కొన్ని దస్త్రాలు దహనం చేసినట్లు ఆయన చెప్పగా అక్కడ కాలిపోగా మిగిలిన స్పైరల్ బైండిరగ్ పుస్తకం, కొన్ని ధ్రువపత్రాలతోపాటు సీసీ టీవీ దృశ్యాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పొందుపరిచారు. ఎస్ఐబీలో పనిచేస్తున్న కొత్త నరేష్‌గౌడ్ అనే ఉద్యోగిని విచారించినప్పుడు తోటి సిబ్బందితో కలిసి ఎన్నికలప్పుడు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు, వారి అనుచరుల డబ్బు రవాణాపై నిఘా పెట్టి దాన్ని పోలీసులు స్వాధీనం చేసుకునేలా చూశామని అంగీకరించినట్లు రిమాండు రిపోర్టులో తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సస్పెండైన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల ఐదు రోజుల పోలీసు కస్టడీ మంగళవారం ముగిసింది. దాంతో వారిద్దరికీ వైద్య పరీక్షలు నిర్వహించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో గత నెల 23న వీరిద్దర్నీ పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో 5 రోజుల విచారణకు అదుపులోకి తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో వీరి పాత్రపై ఆరా తీశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫోన్ ట్యాపింగ్‌లో భుజంగరావు కీలకపాత్ర పోషించగా, డబ్బు తరలింపులో తిరుపతన్న ప్రమేయం ఉందని.. ఇదే విషయాన్ని వీరిద్దరూ అంగీకరించినట్లు తెలుస్తోంది. విచారణలో ప్రధానంగా ఎవరి ప్రోద్బలంతో ట్యాపింగ్ చేయాల్సి వచ్చింది, ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు, ఆ సమాచారాన్ని ఎవరికి చేరవేశారు అన్న వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారు. అలాగే ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు డబ్బు చేరవేతలోనూ వీరు చురుగ్గా పాల్గొన్నట్లు దర్యాప్తులో వెల్లడి అయ్యింది.

# వయనాడ్‌లో త్రిముఖ పోటీ




**మొదటిపేజీ తరువాయి**

రెండవ విడతలో భాగంగా ఏప్రిల్ 26న పోలింగ్ జరగనున్న ఈ స్థానం కోసం బుధవారం 3వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. దశాబ్దాలుగా పార్టీకి కంచుకోటగా నిలిచిన అమేథీని వదులుకుని మరీ ఈ ఒక్క చోట నుంచే పోటీ చేస్తుండడంతో రాజకీయ ప్రత్యర్థులు సైతం ఈ సీటుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వాయనాడ్‌ను కూడా మరో అమేథీలా మార్చి రాహుల్ గాంధీ విజయావకాశాలను దెబ్బతీయాలని చూస్తున్నారు. పైగా దేశమంతటా మిత్రపక్షంగా ఉన్న కమ్యూనిస్టులు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బద్ధ విరోధులుగా ఉన్నారు. ఇప్పుడు కొత్తగా భారతీయ జనతా పార్టీ సైతం గట్టి పోటీ ఇచ్చేందుకు పావులు కదుపుతోంది. దీంతో ఈసారి గెలుపు సునాయాసం కాదని, గెలవాలంటే కష్టపడాల్సిందేనని వాయనాడ్ సంకేతాలు పంపుతోంది. అమేథీలో పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయని ముందే గ్రహించారో.. లేక తన పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అవకాశాలు మరింత పెంచవచ్చని భావించారో తెలియదు కానీ రాహుల్ గాంధీ 2019లో వాయనాడ్ నుంచి బరిలోకి దిగారు. కేరళలో ఎన్నో సీట్లు ఉండగా ఈ స్థానాన్నే ఎంచుకోడానికి కారణాల్లో కాంగ్రెస్ గెలుపొందుతూ రావడం ఒకటి. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వాయనాడ్ కొత్తగా ఏర్పడిరది. అప్పటి నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. 2009లో ఎంఐ శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి సీపీఐ నేత ఎం. రహమతుల్లాపై భారీ మెజారిటీతో గెలుపొందారు. అప్పుడు ఇద్దరి మధ్య వ్యత్యాసం 1.53 లక్షలు.. 2014కు వచ్చేసరికి అది కేవలం 20 వేల మెజారిటీకి పడిపోయింది. అప్పుడు కూడా సమీప ప్రత్యర్థి సీపీఐ అయినప్పటికీ.. అభ్యర్థిగా సత్యన్ మోకేరి ఉన్నారు. 2019లో రాహుల్ గాంధీ పోటీ చేయడంతో కాంగ్రెస్ మళ్లీ ఒక్కసారిగా పుంజుకుంది. రాహుల్ గాంధీ 64.94శాతం ఓట్లు సాధించగా తన సమీప ప్రత్యర్థి సీపీఐ నేత పీపీ సునీర్ కేవలం 25.24శాతం ఓట్లకే పరిమితం కావాల్సి వచ్చింది. అంటే దాదాపు 40శాతం ఓట్ల వ్యత్యాసంతో రాహుల్ గాంధీ గెలుపొందారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ప్రతి ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తున్నది కమ్యూనిస్టులే. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో కమ్యూనిస్టుల సారథ్యంలోని కూటమి తరపున సీపీఐ పోటీ పడుతూ వచ్చింది. ప్రతిసారీ అభ్యర్థిని మార్చుతూ వచ్చిన సీపీఐ ఈసారి ఏకంగా ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా సతీమణి 'అన్నీరాజా'ను బరిలోకి దించింది. దేశమంతటా విపక్ష కూటమిలో భాగంగా పొత్తులున్నా.. కేరళలో మాత్రం కాంగ్రెస్, కమ్యూనిస్టులు తలపడుతున్నారు. రాష్ట్రస్థాయిలో ఈ రెండు పార్టీల మధ్య వైరం కూడా ఉంది. పైగా జాతీయ ప్రధాన కార్యదర్శి సతీమణి కాబట్టి సీపీఐ కార్యకర్తలు కూడా మరింత కష్టపడి పనిచేస్తున్నారు. కాంగ్రెస్ వరుసగా గెలుపొందుతూ రావడం, కాంగ్రెస్ అగ్రనేతగా ఉన్న రాహుల్ గాంధీయే సిట్టింగ్ ఎంపీగా ఉండడం ఆ పార్టీకి అనుకూలాంశాలు అయినప్పటికీ.. సీపీఐ ఎత్తుగడ కచ్చితంగా రాహుల్ గాంధీకి ప్రతికూలంగానే మారుతుంది. రాహుల్‌ను అన్నీరాజా ఓడిరచగలరా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేకపోయినా.. గట్టి పోటీని ఎదుర్కోక తప్పదన్న సంకేతాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 303 సీట్లు సాధించినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయిన రాష్ట్రాల్లో కేరళ ఒకటి. ఈసారి ఎలాగైనా ఖాతా తెరవాల్సిందేనన్న పట్టుదలతో ఆ పార్టీ నాయకత్వం, శ్రేణులు కేరళ అంతటా పనిచేస్తున్నాయి. ఆ క్రమంలో వాయనాడ్ స్థానాన్ని సైతం భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకం గా తీసుకుంది. గాంధీ కుటుంబాన్ని ఓడిరచడం అసాధ్యం అనుకున్న అమేథీలోనే రాహుల్ గాంధీని ఓడిరచిన ఘనతను సొంతం చేసుకున్న ఆ పార్టీ.. రాహుల్‌ను ఢీకొట్టేందుకు తమ కేరళ అధ్యక్షుడు కే. సురేంద్రన్‌ను ప్రయోగిస్తోంది. వాయనాడ్ నుంచి సురేంద్రన్‌ను బరిలోకి దించింది. ఈసారి బీజేపీ రాష్ట్రాధ్యక్షుడే బరిలో ఉన్నందున పార్టీ నేతలు కూడా మరింత ఉత్సాహంతో పనిచేస్తున్నారు. వీటన్నింటికీ తోడు కాషాయదళ అగ్రనాయకత్వం రాహుల్‌పై స్మృతి అస్త్రాన్ని కూడా ప్రయోగిస్తున్నారు. అమేథీలో రాహుల్‌ను మట్టికరిపించిన ఘనత సొంతం చేసుకున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని వాయనాడ్‌లో ప్రచారాస్త్రంగా సంధిస్తున్నారు. ఈసారి కూడా తనకే గెలుపు అన్న నమ్మకాన్ని రాహుల్ గాంధీకే కల్పించగలిగారు. అందుకే ఆయన అమేథీ నుంచి తప్పుకుని కేవలం వాయనాడ్‌కు పరిమితమయ్యారు. అమేథీ అనుభవాలతో వాయనాడ్‌లో ప్రజలకు దగ్గరయ్యేందుకు అటు రాష్ట్ర శాఖతో పాటు జాతీయ నాయకత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగానే రాహుల్ గాంధీపై పదునైన విమర్శలతో స్మృతి ఇరానీని రంగంలోకి దింపింది. అలాగే బిజెపి శ్రేణులు ఇక్కడే ఎక్కువగా దృష్టి సారించారు. దీంతో వయనాడ్ ప్రత్యేకతను సంతరించుకుంది.

## ఫోన్ ట్యాపింగ్ కాదు..
# వాటర్ ట్యాప్‌పై దృష్టి

**మొదటిపేజీ తరువాయి**

ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకానందతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తాగునీళ్లు లేక ప్రజలు, సాగునీళ్లందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇది ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చిన కరువు కాదని, అసమర్థ కాంగ్రెస్ వల్ల వచ్చిన కరువని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీళ్లు ఉన్నా వినియోగించడం ఈ ప్రభుత్వానికి చేతకవాడం లేదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ మీద కాకుండా వాటర్ ట్యాప్ మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. చేరికల కోసం పార్టీ గేట్లు ఎత్తడం కాదు.. రైతుల కోసం ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని ముఖ్యమంత్రికి సూచించారు. హైదరాబాద్‌లో నేడు ఎక్కడపడితే అక్కడ వాటర్ ట్యాంకర్లు కనిపిస్తున్నాయన్నారు. నగరంలో ట్యాంకర్ల దందా జోరుగా సాగుతున్నదని విమర్శించారు. మూడు, నాలుగు రెట్లు అధికంగా చెల్లించి వాటర్ ట్యాంక్‌తో నీళ్లు కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అందుకే కేసీఆర్ అంటే నీళ్లు, కాంగ్రెస్ అంటే కన్నీళ్లని తాము ఎప్పటినుంచో చెబుతున్నామని గుర్తు చేశారు. మిషన్ భగీరథను సక్రమంగా నిర్వహించడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని చెప్పారు. అబద్దాల పునాదులపైనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిరదని విమర్శించారు.ఈ ప్రభుత్వానికి ధన వనరులను ఢల్లీకి తరలిస్తున్న శ్రద్ధ జనవనరులను తరలించడంపై లేదన్నారు. ఇవాళ తాగునీళ్ల కోసం అడుక్కోవాల్సి దుస్థితిని ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. హైదరాబాద్‌లో మళ్లీ ఇన్వర్టర్లు, జనరేటర్లు వచ్చాయన్నారు. కాళేశ్వరంపై నోటికొచ్చినట్లు విషప్రచారం చేశారని, కేసీఆర్ జనగామ, సూర్యాపేట వెళ్లగానే అదే కాళేశ్వరం నుంచి జలాలను విడుదల చేశారని చెప్పారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి, మేడిగడ్డ మరమ్మతులు చేస్తే రైతులకు ఈ దుస్థితి ఉండేదా అని ప్రశ్నించారు. హరీశ్ రావు మల్లన్న సాగర్ నీటి కోసం అల్టిమేటం ఇస్తే వెంటనే విడుదల చేశారన్నారు. కాళేశ్వరం నీటిని కొండపోచమ్మ వరకు తీసుకురావచ్చని చెప్పారు. పుష్కలంగా నీళ్లుంటే ట్యాంకర్లు ఎందుకు కొనుక్కోవాల్సి వచ్చిందన్నారు. పంటలు పండితే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కాంగ్రెస్ సాగునీళ్లివ్వడం లేదని ఆరోపించారు. నీళ్ల ట్యాంకర్లను ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రతో ప్రజల కనీస అవసరమైన తాగునీళ్లు ఇవ్వకుండా చేశారని విమర్శించారు. బెంగళూరులో నీటి వృథాకు జరిమానా విధించాలని అక్కడి ప్రభుత్వం అంటున్నదని, ఇక్కడ వంద రోజులుగా నీళ్లను ఎత్తిపోయకుండా ఉన్న ఈ ప్రభుత్వంపై ఏం జరిమానా విధించాలని ప్రశ్నించారు. తాము అధికారం నుంచి దిగిపోయేనాటికి ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీళ్లున్నాయని చెప్పారు. ప్రజల నుంచి ముక్కు పిండేలా బిల్లులు వసూలు చేయరాదని, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారి వివరాలు ఈ రోజే ముఖ్యమంత్రికి అందిస్తామన్నారు. ఎలాంటి ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. అప్రతిష్టపాలు చేసేవారిపై లీగల్‌గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2011 నుంచి జరిగిన ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు అన్ని బయటపెట్టాలన్నారు. అప్పుడు తెలంగాణ ఉద్యమంలో ఫోన్ ట్యాపింగ్ చేసింది ఇప్పుడున్న అధికారులేనని చెప్పారు. 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆంధ్ర సీఎం, తెలంగాణ ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని ఇప్పుడున్న కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా చెప్పారని తెలిపారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ మీద ఆధారాలు తీస్తే ఎవరి బొక్కలు ఏంటో తెలుస్తాయన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలో చేరి మళ్లీ పోటీ చేయడం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. పార్టీ మారిన కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై కచ్చితంగా కోర్టుకు వెళ్తామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక ఖాయమన్నారు. మందకృష్ణ మాదిగ కూడా ఇదే విషయం మాట్లాడారని చెప్పారు. ప్రతి భారతీయుడు పెరిగిన ముడి చమురు ధరల గురించి ఆలోచించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. క్రూడాయిల్ ధరలు 2014 నుంచి తగ్గాయని.. కానీ మన దేశంలో ఇదే దశాబ్దంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.35, రూ.40 చొప్పున పెరిగాయనిన్నారు. దీనికి ఎవరిని నిందించాలి? నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

# కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు

**మొదటిపేజీ తరువాయి**

గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. రాబోయే ఎన్నికల్లో మొదటి ఓటు వేయకముందే ఆప్ పార్టీని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాదించారు. కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన కేసు అని కోర్టుకు తెలిపారు. అరెస్టు కారణంగా ఆయన లోక్‌సభ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేరని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా అరెస్టు చేశారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఈడీ తరఫున ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేశారని కోర్టుకు చెప్పారు. లిక్కర్ కేసులో డబ్బుకు సంబంధించి న వ్యవహారాన్ని గుర్తించామని హవాలా ద్వారా వందకోట్ల రూపాయలు ఆప్ పార్టీకి అందాయని చెప్పారు. వాటిని గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారన్నారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్ని నిర్ణయాలు ఆయనే తీసుకుంటారని, ఆప్ మీడియా ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ లిక్కర్ కేసులో కీలకపాత్ర వహించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో సీఎం అరవింద్ కేజీవ్రాల్‌ను ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలుకు తరలించారు. ఘటనపై ఆయన భార్య సునీతా కేజీవ్రాల్ స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు ఆయనను జైల్లో పెట్టారని ఆరోపించారు. ఈ నియంతృత్వ పాలనకు దేశ ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. కేజీవ్రాల్‌ను అరెస్టు చేయడమే బీజేపీ, ఈడీల లక్ష్యమనే విషయం అర్థమైందని ఫైర్ అయ్యారు.

## ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి

**ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు**

హైదరాబాద్ : తెలంగాణలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పెట్రోలియం సంస్థలు, రైల్వేతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బీఆర్కే భవన్‌లో ఓటర్ అవేర్‌నెస్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. రైల్వే పెట్రోలియం సంస్థల్లో ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడిరచారు. ఈ కార్యక్రమంలో రైల్వే, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు.. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా నిఘా విస్తృతం చేస్తామన్నారు సీఈఓ వికాస్ రాజ్. నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలింపు, నిల్వలపై నిఘా పెంచాలని ఆర్డర్స్ పాస్ చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఆయన గతంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైల్వేతో పాటు పెట్రోలియం సంస్థల్లో ఓటరు అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈసీ అధికారులు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ములకలగూడెం గ్రామానికి చెందిన గండి రుద్రయ్య గౌడ్ వడదెబ్బ వల్ల మరణించడంతో బుధవారం ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, రాంనగర్ గ్రామానికి చెందిన వడ్లకొండ యాదగిరి ఇటీవల తాడి చెట్టు పై నుంచి కింద పడి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి విశ్రాంత ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రూపిరెడ్డి సాయిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ములకలగూడె%శీ%, రాంనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లబోతుల లింగరాజు, బొమ్మినేని బుచ్చిరెడ్డి, రాకేష్ రెడ్డి, జొన్న దూడయ్య, సాంబరాజు, వీరేష్, సంతోష్ కొనకటి మోహన్, మండల యూత్ నాయకులు పిడుగు దయాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లబోతుల లింగరాజు, ఉపాధ్యక్షుడు కుసుంబ కోటి, గ్రామ సీనియర్ నాయకులు మంచాల రాజు, జెట్టి సదానందం, జెట్టి శీను, మల్లయ్య, రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కొమ్మగోని ప్రభాకర్, అనిమిరెడ్డి కృష్ణరెడ్డి, చింత ప్రకాష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించుకుంటున్న నాటికల పండుగ




**మిర్యాలగూడ, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** మిర్యాలగూడ మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ మరియు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు పద్య పౌరాణిక సాంఘిక నందినీ నాటకోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు బుధవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అష్టావధాని విశ్రాంతి ఆంగ్ల ఉపాధ్యాయులు కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి, సీనియర్ రంగస్థలం నటులు గుంటి పిచ్చయ్య, 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జానకిరామ్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు.
ముందుగా కమిటీ కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకు లోనై నందినీ నాటకోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ నాటకోత్సవాలకు సహకరించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఐదు రోజులుగా మినీ రవీంద్ర భారతి ఆడిటోరియంలో నాటికలను ఘనంగా నిర్వహించామని అందుకు ప్రేక్షకులు అధిక సంఖ్యలోని తిలకించినట్లు తెలిపారు. రేపు గురువారం నాటిక పోటీలకు చివరి రోజు. ఉదయం టి.కృష్ణ ఆర్ట్స్ థియేటర్ మిట్టపాలెం పల్నాడు జిల్లా వారిచే లిప్రేమించే వయసేన?లి సాంఘిక నాటిక...అలాగే ఉదయం 11 గంటలకు లిజరుగుతున్న కథలి అరవింద తాడేపల్లి, గుంటూరు జిల్లా వారిచే సాంఘిక నాటిక నిర్వహించడం జరుగుతుంది. ఈ నాటికల అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు అందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి పెద్దలు, కళాకోవిదులు...అతిథులు పాల్గొంటారు. కావున ప్రేక్షకులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.
ఈరోజు నాటికలు....
ఉ.గం.10:30ని.లకు టి.బి.ఆర్స్ థియేటర్స్ హైదరాబాద్ వారికి లిశ్రీ స్వామి అయ్యప్పలి పద్య నాటిక
మ.3:30ని.లకు నటరాజ్రమిటి అసోసియేషన్ పెందుర్తి వారిచే శిధిల జీవితం సాంఘిక నాటిక
సా.6:00 డాక్టర్ రామన్ ఫౌండేషన్ వారి శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ వారిచే మాధవ వర్మ పద్య నాటిక
నాటికల అనంతరం విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదును అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్ష కార్యదర్శులు భుజంగరావు పులి కృష్ణమూర్తి శర్మ, గ్యార సాయిలు, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, చంద్రశేఖర్ రావు జానకిరామ శర్మ,. ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్ శర్మ, పరిమి రామావతారం మామిడాల ఉపేందర్, బాబురావు, బాపనయ్య, రాఘవయ్య, పయ్యావుల శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు..

### జిల్లా జడ్పీ సీఈవో అప్పారావు



**కోదాడ,ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని జిల్లా జడ్పీ సీఈవో అప్పారావు పేర్కొన్నారు. బుధవారం ఆర్తగిరి మండలం శాంతినగర్ బుధవారం అనంతగిరి మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శాంతినగర్ గ్రామంలో పారిశుధ్య పనులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వేసవి కాలం తీవ్రత దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాలు కొంతమంది అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో నూతనంగా బోర్లు ఏర్పాటు చేసి, పైపులైన్ మరమ్మతులు చేయించి నీటిని అందిస్తుంది అన్నారు. ఇంకా ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఏర్పడితే సంబంధిత గ్రామ ప్రత్యేక అధికారి కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లాలని, ఒకవేళ వారు స్పందించకపోతే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. విధులలో అధికారులు ఎవరూ అలసత్వం వహించవద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్వో రవికుమార్,ఎంపీఓ నాగేశ్వరరావు,ఇన్రా ఈఈ శ్రీనివాసరావు,ఇన్రా డిఈ దేవబిక్షం,ఇన్రా ఏఈ నాగరాజు,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి అహ్మదా బేగం తదితరులు పాల్గొన్నారు.

### రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి ఇద్దరు

# నమ్మించి మోసం చేసారు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (నినాదం న్యూస్) :** బుధవారం నాడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ ముఖ్య అతిధిగా వికారాబాద్ లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బి ఆర్ ఎస్ మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ వికారాబాద్ జిల్లా %దీ=వా% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఎం ఎల్ సి సురభి వాణిదేవి పాల్గొని ఈ కార్యక్రమం లో భాగంగా కెటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చి పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరు మూడు నెలల్లో ప్రజలకు అర్థమైందని పార్లమెంటు స్థానాలలో మెజార్టీ గెలుపు మనదేనన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర బిజెపి సర్కార్ ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వడానికి చేతకాలేదని, రాష్ట్రానికి రావలసిన వాటిలో తీవ్ర అన్యాయం చేసి నేడు రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలని చూస్తున్నారని బిజెపి పార్టీకి బుద్ధి చెప్పే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాముడిని మొక్కుదాం బిజెపిని పండబెట్టి తొక్కుదాం అని , తెలంగాణ స్వరం గళం వినిపించాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులతోనే సాధ్యమవుతుందని అందుకు ఉద్యమ






స్ఫూర్తితో పనిచేసి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుందామని పిలుపునిచ్చారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని స్వర్ణయుగం చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ ఒకసారి అధికారం కోల్పోగానే వలసవాదులు పదవులు అనుభవించిన ద్రోహులు పార్టీని ఈడుతున్నారని , నికార్సైన కార్యకర్తలు మాత్రం నిటారుగా గులాబీ జెండా పట్టుకుని అండగా నిలబడ్డారని, రాబోయే రోజుల్లో వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని అలాంటి కార్యకర్తలను నాయకులను గుర్తుంచుకుంటామన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు వికారాబాద్ ప్రాంతానికి దశాబ్దాల కాలంగా సుపరిచితులు వివిధ హోదాలలో ప్రజలకు సేవలు అందించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారిని, కెసిఆర్ గారి గులాబీ జెండాను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఆర్థికసాయం అందించిన పలు సంఘాలు

చొప్పదండి ఏప్రిల్ 3 (నినాదం న్యూస్): చొప్పదండి మండల కేంద్రంలోని నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన సాంబారి కావ్య వివాహానికి జిల్లా పద్మశాలి సంఘం కరీంనగర్18000,పట్టణ పద్మశాలి సంఘం కరీంనగర్ 11000,పద్మశాలి సంక్షేమ వెల్ఫేర్ ట్రస్ట్ కరీంనగర్ 8000, కోపా కరీంనగర్ 6000, నేత బజార్ కమిటీ కరీంనగర్ 5000, మండల పద్మశాలి సంఘం చొప్పదండి 2500 రూపాయలు, రుద్ర సుదర్శన్ 50 కేజీల బియ్యం కొరకు మూడు వేల మూడు వందల రూపాయలు పద్మశాలి యువజన సంఘం 50 కేజీల బియ్యం కొరకు 3300 రూపాయలు అనుబంధ సంఘాలు,కుల బంధాల ద్వారా వచ్చిన రూపాయలు 31,210 కుల బాంధవులు అందరూ కూడా ఆర్థిక సహాయం అందివ్వడం జరిగినది. మొత్తం 88310 రూపాయల దాతలు అందరూ కలిసి ఆర్థిక సహాయం ఆడబిడ్డ పెళ్లికి అందించారు.ఈ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలిసి ఆడబిడ్డ పెళ్లికి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన అందరికీ వల్లాల క్రిష్ణహరి ప్రధాన కార్యదర్శి జిల్లా పద్మశాలి సంఘం, చొప్పదండి మాజీ ఎంపీపీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంకి సహకరించిన వారు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మెతుకు సత్యం , గౌరవాధ్యక్షులు వాసాల రమేష్ , ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణ హరి, పట్టణ పద్మశాలి సంఘం కరీంనగర్ అధ్యక్షులు గడ్డం శ్రీరాములు ,



కోశాధికారి గజ్జవెల్లి కనకయ్య , సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షులు స్వర్గం మల్లేశం , ప్రధాన కార్యదర్శి అలస భద్రయ్య , చొప్పదండి మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య , మాజీ ఎంపీపీ మురళి , ఆర్గనైజింగ్ సెక్రటరీ వర్ణాల రవీందర్ , ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్ , ఉపాధ్యక్షులు స్వర్గం నరసయ్య, చొప్పదండి పవర్ లూమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నం మునిందర్, మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గాలిపల్లి రమణయ్య, కొత్తపల్లి మున్సిపల్ కౌన్సిలర్ వేముల చంద్రశేఖర్ , చొప్పదండి పద్మశాలి సంఘం దండే రాజయ్య , కైలాసపతి లు సహకారం అందించిన వారిలో ఉన్నారు.

## రైతు రుణమాఫీ, వరి ధాన్యంపై బోనస్ వెంటనే విడుదల చేయాలన్న బిజెపి

- సాగు, తాగునీరు పై పట్టింపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతులకు క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ జిల్లాలో పర్యటించాలి
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్

**చొప్పదండి ఏప్రిల్ 3(నినాదం న్యూస్)**
చొప్పదండి నియోజకవర్గంలో రైతులు సాగునీరు కోసం, ప్రజలు త్రాగునీరు కోసం కాంగ్రెస్ నాయకులు ఏమాత్రం ప్రజలను పట్టించుకోవడం లేదని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు.చొప్పదండి పట్టణంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిగా వ్యవసా యంపై ఆధారపడ్డ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, త్రాగు నీరు అందించవలసిన కాంగ్రెస్ నాయకులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని,ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా చొప్పదండి నియో జకవర్గంలోని రాగంపేట, రెవెల్లి మొదలుకొని కోడిమ్యాల మండలాల్లో ఎన్ని చెరువులు, కుంటాలు ఎన్ని నింపారో ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రైతుల వరి ధాన్యానికి 22,00 కేంద్ర మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన 500 కలిపి చెల్లించాలని, లేనట్లయితే రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చ రించారు. రైతులకు ఇచ్చినటువంటి రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారం అమలు చేయకుండా రైతులను మోసంచేసిన కేసీఆర్ ఏ మొఖం పెట్టుకుని జిల్లాలో పర్యటిస్తారని ఆయన నిలదీశారు. చొప్ప దండి నియోజకవర్గంలో తానే స్వయంగా పదివేలు పంటనష్ట పరి హారం ఇస్తామన్న కేసీఆర్ రైతులకు




క్షమాపణ చెప్పి జిల్లాలో పర్యటిం చాలని ఆయన డిమాండ్ చేశారు. గద్దెకు ఎక్కిన 5 రోజుల్లో 2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో రైతులు నిలదిస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, చొప్పదండి, గంగాధర, కోడిమ్యాల, బోయినపల్లి, మాల్యాల మండలాల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, మావురం సుదర్శన్ రెడ్డి, కొల అశోక్, రేకులపల్లి రవీందర్ రెడ్డి, గుడి రవీందర్ రెడ్డి, నెరేళ్ల శ్రావణ్ రెడ్డి నాయకులు చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్, జిట్టా కుమార్, వెంకటరమణ రెడ్డి, వడ్లూరి సుధాకర్, చల్ల అనూష్, గంగు సంపత్ తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ కాలువలలో వ్యర్థ పదార్థాలు, చెత్త చెదారం వేయడం వలన దోమల అభివృద్ధి

### బల్దియా అధికారులుతో నివారణ చర్యలు చేపట్టిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40 వ డివిజన్‌లోని కరీమాబాదులో డ్రైనేజీ మురుగు కాలువలలో కొందరు వ్యర్థ పదార్థాలు, చెత్తా చెదారం వేయడం వలన అచ్చటనే నీరు నిల్వ ఉండటం వలన, దోమలు పుట్టుక వచ్చి మనకు హాని తలపెట్టడం వల్ల అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రి పాలవుతున్నామని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు.



బుధవారము ఉర్సు ముస్లిం వాడ, వడ్రంగి వీధులలో మహా నగర పాలక సంస్థ మలేరియా విభాగం సిబ్బందిచే డ్రైనేజీ మురుగు కాలువలలో రసాయనిక ద్రవాన్ని పిచికారి చేయించారు.ముస్లిం ఏరియా నానామీయ తోట, అంకం వాడ,రజక వాడ లలో మురుగు కాలువలు చెత్తాచెదారం నిలిచిపోయి ఉండడం వలన మురుగునీరు అంతయు ఇండ్లలోకి ప్రవేశించడం వల్ల ఆ ప్రాంత ప్రజల ఫిర్యాదు మేరకు శానిటేషన్ సిబ్బందిచే మురుగు కాలువలను శుభ్రం చేయించారు.డివిజన్ లోని ప్రజలందరూ చెత్తాచెదారాన్ని, వ్యర్థ పదార్థాలను మురుగు కాలవలో వేయకుండా స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించాలని కోరారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ శివ కుమార్, జవాన్లు సతీష్, ప్రశాంతు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### యువతకు ఆదర్శం

## చత్రపతి శివాజీ పోరాటం

మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు పర్వతం చంద్రశేఖర్, మారం అనంతరాములు - ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**డోర్నకల్ ఏప్రిల్ 03(నినాదం న్యూస్)** మొఘలుల అరాచక పాలనపై రాజీ లేని పోరాటం చేసిన ధీరశాలి మరాఠా వీరుడు చత్రపతి శివాజీ మహారాజని మరిపెడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షకార్యదర్శులు పర్వతం చంద్రశేఖర్, మారం అనంతరాములు అన్నారు.శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరిపెడ మండల ప్రెస్ క్లబ్ సభ్యుల అధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటపటిమ నేటి యువతరానికి ఆదర్శమన్నారు.ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టబోతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గండి విష్ణు గౌడ్ ,సీనియర్ రిపోర్టర్ దాసరోజు బాలకృష్ణ,ప్రెస్ క్లబ్ కోశాధికారి బోడపట్ల సతీష్, ఉపాధ్యక్షులు రేఖ అశోక్, మూడవత్ రవి,సహాయ కార్యదర్శులు పులుసు సతీష్, బాషిపంగు వెంకన్న, సహాయ కార్యదర్శులు కారంపూడి వెంకటేశ్వర్లు,గండి నాగరాజు, జర్నలిస్టులు దేవరశెట్టి శ్రీశైలం,గంధసిరి అప్పలయ్య,మహేందర్, తప్పెట్ల సురేష్, ప్రవీణ్ నాయక్,చింతా వెంకన్న,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల కోసం చెరువు నీళ్లు ఖాళీ...

### అక్రమంగా నీటిని తోడేస్తున్న వైనం



**డోర్నకల్ ఏప్రిల్ 03(నినాదం న్యూస్):** అసలే ఎండకాలం భానుడి ప్రకోపంతో వాగులు వంకలు ఎండి ప్రజలతో పాటు పశు పక్షా దులకు తాగు నీళ్ళ కొరత ఏర్పడుతుంది.క్షేత్ర స్థాయి లో పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండలం అబ్బాయపాలెం (దేవుని కుంట ) కరికకుంట లో చేపల కోసం నీళ్లను అక్రమంగా కిందకి వదిలి వేస్తున్నారు.దీంతో నీరు వృద గా పోతుందని గ్రామానికీ చెందిన పలువురు ఆరోపిస్తున్నారు.వేసవిలో నీటి లభ్యత లేక పోవటం తో అడవి జీవ రాశులు,మూగ జీవాలు ఇబ్బంది పడే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో చెరువులోని నీటిని అక్రమంగా వదిలి వేయటం తగదని అబ్బాయ పాలెం గ్రామానికీ చెందిన పలువురు మండి పడుతున్నారు.ఇంత జరుగుతున్న వివిధ శాఖల అధికారులు చోద్యం వహించటం పలు విమర్శలకు తావిస్తుంది.విద్యుత్ శాఖ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా చెరువులపై మోటార్లు పెట్టి నీటిని కిందికి వదిలి చేపలు పట్టుకుంటున్నారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.కావున అధికారులు చొరవ తీసుకొని వారిపై తగ్గిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఉపాధి కూలీలకు ఊతమివ్వాలి

- పనులు పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం
- ఉపాధి హామీ పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి దాసరి మల్లయ్య

**కారేపల్లి, ఏప్రిల్ 03 (నినాదం న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బృందం పర్యటించి పని ప్రదేశాల్లో సౌకర్యాల గురించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విపరీతమైన ఎండలు ఉన్న దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని మంచి నీటి సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరికి 200 రోజుల పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ 600 చెల్లించాలని గడ్డ పలుకులు, పారలు, తట్టలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. పేస్లిప్ అందించడంతోపాటు వారం వారం బిల్లులను చెల్లించాలని, ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ సంవత్సరానికి రూ12000 వెంటనే చెల్లించాలని, కూలీలందరికీ కూలి బంధు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బానోత్ బన్సీలాల్, పచ్చిపాల నరసయ్య, దాసరి సైదులు, బానోత్ శంకర్, జ్యోతి, సరోజిని, హీరలాల్ ఉపాధి హామీ మెట్లు కూలీలు పాల్గొన్నారు..



# సంపాదకీయం

## అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిరదే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరగలేదు. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్‌కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శత్రువులను, అటు బాహ్య శత్రువులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణం గా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హావిూలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్‌ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. కేసీఆర్‌కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హావిూలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి. అప్పుడే ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడుతుంది.

# ఖమ్మం కాంగ్రెస్‌లో ఎంపీ టికెట్ ముసలం

సోమవారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశానికి రాహుల్ గాంధీ హాజరుకాకపోవడంతో ఆయనతో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోనున్నారు. కరీంనగర్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల విషయమై దాదాపు నిర్ణయానికి వచ్చినా.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక ప్రభావం కరీంనగర్ అభ్యర్థిపై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌కు పార్టీ జిల్లా అధ్యక్షుడు షమీర్ ఉల్లా పేరును ఖరారు చేసినట్లు సమాచారం. కరీంనగర్ స్థానానికి పలువురు పోటీ పడినా మొదటి నుంచీ రేసులో ఉన్న ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావుల పేర్లే తుది పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ సీటును పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చినప్పుడు ప్రవీణ్‌రెడ్డికి ఎంపీగా పోటీకి అవకాశం ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. ఈ మేరకు ఆయన పేరునే ఖరారు చేసినా, ఖమ్మం అభ్యర్థి ఎవరో తేలిన తర్వాత సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకొని కరీంనగర్ అభ్యర్థిని ఎంపిక చేస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి టికెట్లు ఇచ్చారని, ఇప్పుడు కూడా అదే జరిగితే తాము ఎప్పటికీ ఇలాగే ఉండాలా? అని పాత కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే పంథాను అనుసరించడం పార్టీకి మంచిది కాదని సూచిస్తున్నట్లు తెలిసింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఈ ముగ్గురికి కాకుండా ఈసారి వేరే వ్యక్తికి ఇవ్వడమే సరైన నిర్ణయమని భావిస్తున్నట్లు సమాచారం. ఖమ్మం ఎంపీ అభ్యర్థిత్వంపై నేడో, రేపో, తుది నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలోనే చైతన్యవంతమైన ఓటర్లు ఉన్న ఖమ్మం జిల్లాలో ఎంపీ సీటు కోసం మహామహులు పోటీపడుతున్నారు. తమ వారికి టికెట్ ఎలాగైనా ఇప్పించుకోవాలని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ సీటు విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన భార్య నందిని కోసం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు ప్రసాద్ రెడ్డి కోసం, మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన కుమారుడి కోసం పోటీపడుతున్నారు. అయితే.. తమకు అందిన అభ్యర్థుల జాబితాను పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానానికి.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక కొంత ఇబ్బందికరంగా మారినా.. అంతిమంగా సామాజిక సమీకరణల ఆధారంగా టిక్కెట్ కేటాయించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ముగ్గురు మంత్రులలో ఏ ఒక్క కుటుంబానికి సీటు కేటాయించినా అంతర్గతంగా పార్టీ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని భావించిన అధిష్టానం, ప్రత్యామ్నాయ అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. రాజకీయంగా ఇప్పటికే మంత్రి పదవులను అనుభవిస్తున్న వారి కుటుంబాలకు ఎంపీ టిక్కెట్ కేటాయించడం వల్ల సాధారణ ఓటర్లకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఏఐసీసీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా సామాజిక సమీకరణల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఖమ్మం ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఇంతకాలం ఆలస్యం కావడానికి కూడా ఇదే కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు గత నాలుగు దశాబ్దాల కాలంగా ఖమ్మం ఎంపీ స్థానంతోపాటు ఆ పరిధిలో ఉన్న అసెంబ్లీ స్థానాలలో సైతం ఓసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. అయితే.. ప్రాతినిధ్యం విషయంలో తమకు ఇంత వరకూ ఏ మాత్రం న్యాయం జరగలేదన్న తీవ్ర అసంతృప్తి బీసీల్లో నెలకొంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా.. అందులో దాదాపు 9 లక్షలు బీసీ ఓటర్లున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు చేసుకున్న బీసీ అభ్యర్థుల పేర్లను అధిష్టానం క్షుణ్ణంగా పరిశీలించినట్టు తెలిసింది. అందులో యాదవ సామాజిక వర్గానికి చెందిన నాగ సీతారాములు పేరును పలువురు సీనియర్ నేతలు సూచించినట్టు సమాచారం. ఖమ్మం ఎంపీ నియోజకవర్గ పరిధిలో మూడున్నర లక్షలకుపైగా యాదవ ఓటర్లు ఉండడంతోపాటు ఆయన వివాదరహితుడని, పార్టీని అంటిపెట్టుకుని పని చేస్తున్నాడని, అతనిపై అధిష్టానం సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. రేపు జరగనున్న సీఈసీ సమావేశంలో అతని అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయనున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్‌తో పాటు పారిశ్రామికవేత్త రాజేందప్రసాద్ తదితరులు పోటీపడ్డారు. ప్రభుత్వంలోని ముఖ్యుల కుటుంబ సభ్యులను మినహాయిస్తే బాగుంటుందనే చర్చ నేపథ్యంలో మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మొదటి నుంచీ కాంగ్రెస్‌లో ఉండి రాజకీయంగా గుర్తింపు పొందిన కుటుంబం కావడంతో ఈయన పేరును ప్రతిపాదిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు రాష్ట్రంలోని ముఖ్యనేత కూడా సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. పొంగులేటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ గురించి సోమవారం నాటి సీఈసీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ హరీష్ చౌధరి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పొంగులేటి పార్టీలో చేరే సమయంలో హామీ ఇచ్చిన మేరకు సీట్లు ఇవ్వలేకపోయామని, ఆయన రావడం వల్లే మరికొందరు కూడా పార్టీలో చేరారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. నందిని, ప్రసాదరెడ్డిల అభ్యర్థిత్వాల విషయమై కూలంకషంగా చర్చించినా.. రాహుల్‌గాంధీతో చర్చించిన తర్వాత ఖరారు చేయాలని నిర్ణయించారు. ముఖ్యనేతల కుటుంబ సభ్యులకు కాకుండా వేరే వారికి ఇవ్వాలనుకుంటే రఘురామిరెడ్డి పేరే ప్రధానంగా ఉండే అవకాశం ఉందని, మరో సామాజికవర్గానికి సీటు కేటాయించే అవకాశమూ లేకపోలేదని పార్టీ సీనియర్ నాయకుడొకరు తెలిపారు.

కరీంనగర్ లోక్‌సభకు ప్రవీణ్‌రెడ్డి పేరును దాదాపు ఖరారు చేసినా ఖమ్మం పీటముడి వీడే వరకు ప్రకటించే అవకాశం లేదని తెలిసింది. ఖమ్మంలో ప్రసాద్‌రెడ్డి లేదా రఘురామిరెడ్డికి ఇస్తే కరీంనగర్ అభ్యర్థి ఎంపికపై మళ్లీ చర్చ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ అభ్యర్థిని కూడా ఆ రెండు స్థానాలతో పాటే ప్రకటించ వచ్చని భావిస్తున్నారు. ఈ నెల ఆరున తుక్కుగూడ బహిరంగసభలో పాల్గొనడానికి రాహుల్‌గాంధీ రానున్నందున ఆ రోజు ఖమ్మం అభ్యర్థిత్వంపై ఆయనతో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధం

**సచివాలయాల వద్దకు భారీగా పెన్షనర్ల రాక**
**సౌకర్యాలు లేక మండుటెండల్లో అవస్థలు**
**బ్యాంకుల్లో డబ్బులు జమకాలేదంటూ సిబ్బంది వివరణ**

అమరావతి:

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్లను పంపిణీ చేయాలని సర్కార్ నిర్ణయించడంతో ఉదయం నుంచే వృద్ధులు, వితంతువులు సచివాలయాలకు చేరుకున్నారు. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, వికలాంగులకు ఇంటి వద్ద పెన్షన్ పంపిణీ చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ నిబంధనలకు వైసీపీ తూట్లు పొడిచేందుకు యత్నిస్తోంది. కదల్లేని స్థితిలో ఉన్న వృద్ధులను మంచాలపై పడుకోబెట్టి సచివాలయాల వద్దకు వైసీపీ శ్రేణులు మోసుకెళ్తున్న దృశ్యాలు పలు ఛానళ్లలో ప్రసారం అయ్యాయి. దీనిని తెలుగుదేశం పార్టీసీరియస్‌గా తీసుకుంది. కదల్లేని వాళ్లకు ఇళ్ల వద్దే పెన్షన్ ఇవ్వాలనే నిబంధనలున్నా.. వైసీపీ నేతలు కావాలనే పబ్లిసిటీ కోసం వృద్ధులను ఇబ్బందులు పెడుతున్నారని టీడీపీ ఆరోపించింది. వైసీపీ నేతల అకృత్యాలపై ఈసీకి ఫిర్యాదు చేయాలని టీడీపీ నిర్ణయించింది. సోషల్ మీడియాలో టీడీపీ బద్నాం చేయడానికి వైసీపీనే కావాలని ఇలా చేసి.. వాటిని వీడియోలు తీస్తున్నారని ఈసీ దృష్టికి టీడీపీ తీసుకెళ్లనుంది. నేటి నుంచి మొదలు కావాల్సిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యం కావడంతో వృద్ధులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. పెన్షన్ల కోసం ఉదయం నుంచే సచివాలయాలకు పెన్షన్‌దారులు చేరుకున్నారు. సచివాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అయితే డబ్బులు రాలేవని, మధ్యాహ్నం నుంచి పెన్షన్ పంపిణీ ప్రక్రియ మొదలువుతుందని సచివాలయం సిబ్బంది చెబుతున్నారు.

## పెన్షన్ల పంపిణీలో రాజకీయ రగడ

**పరస్పర విమర్శలతో వేడెక్కిన ఎపి రాజకీయం**
**వలంటీర్లతో పంపిణీకి నిరకారించిన హైకోర్టు**
**పెన్షనర్ల ప్రజాప్రయోజన వ్యాజ్యం కొట్టివేత**

అమరావతి :

ఏపీలో వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయించే విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులపై రాష్ట్రంలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అదే సమయంలో వాలంటీర్లతో పెన్షన్ల పంపిణీ వీలుకాకపోవడంతో పింఛన్ దారుల ఇబ్బందులు దారుణంగా ఉన్నాయి. మరోవైపు ఈసీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. దాన్ని కొట్టేసింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అధికార వైసీపీకి అనుకూలంగా ఉన్న వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయించకుండా సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ చేసిన విజ్ఞప్తిపై హైకోర్టు గతంలో ఈసీకి ఆదేశాలు ఇచ్చింది. వీటి ఆధారంగా ఈసీ కూడా వాలంటీర్లను పెన్షన్ల పంపిణీకి వాడొద్దని ఆదేశాలు ఇచ్చింది. వీటిని సవాల్ చేస్తూ హైకోర్టులో పలువురు పెన్షనర్లు ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. పిల్ ను కొట్టేసింది. ఇలా ఎన్నికలకు ముందుకు ఏపీ సర్కారుకు హైకోర్టులో ఊహించని షాక్ తగలింది. ఏపీలో వలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీని నిలువరిస్తూ ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది. వలంటీర్లు వ్యవస్థ లేని ఇతర రాష్ట్రాల్లో కూడా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు కదా అని వాఖ్యానించారు. వలంటీర్లపై వచ్చిన ఫిర్యాదులు పరిగణలోకి తీసుకొని ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకొంది. ఈసీఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్ళలేని వారికి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు ఇంటి వద్దకు వెళ్ళి అందజేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చింది. సజావుగా పెన్షన్ల పంపిణీకి ఈసీఐ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. వలంటీర్లతో సామాజిక పింఛన్లు పంపిణీ చేయించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల విధుల నుంచి వలంటీర్లను దూరంగా ఉంచాలని మరోసారి స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లను పెన్షన్ పంపిణీ కార్యక్రమం నుంచి దూరం పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు వెల్లడిరచారు. వలంటీర్ల ద్వారా లబ్దిదారులకు ఎటువంటి పథకాలు, పింఛన్, నగదు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఎన్నికల సంఘం సీఈవోకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్‌తో పాటు ఇతర ఉపకరణాలు కలెక్టర్ల వద్ద డిపాజిట్ చేయించాలని ఈసీ ఆదేశించినట్లు మీనా తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలను, నగదు పంపి ణీ పథకాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా, ప్రత్యేకించి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా అమలు చేయాలని ఈసీ సూచించినట్లు ముఖేశ్ కుమార్ మీనా వెల్లడిరచారు. దీనిపై వైసీపీ ప్రభుత్వం కోర్టును ఆశ్రయించింది. కోర్టు కూడా ఈసీఐ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

# వందరోజుల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను వదలబోం**
**బిఆర్ఎస్ గెలిస్తేనే అసెంబ్లీలో పోరాడగలం**
**కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేక బిఆర్ఎస్‌కు గాలం**
**కెసిఆర్ రాగానే భయంతో.. కాల్వల్లోకి నీళ్లు వదిలారు**
**భువనగిరి పార్లమెంట్ సమీక్షలో హరీష్ రావు**

యాదాద్రిభువనగిరి:

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు పడగొట్టరని.. ఆ పార్టీలోని నేతల గ్రూప్ రాజకీయాలే పడగొడతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. బుధవారం భువనగిరి పార్లమెంట్ నియోజవకర్గ సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ... వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. మహాలక్ష్మి పేరుతో మహా మోసం చేశారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడిరచాలని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి 6 గ్యారెంటీలను అమలు చేసేలా పోరాడుతామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రైతులను పరామర్శించడానికి బయలుదేరగానే రేవంత్ భయపడి కాల్వలోకి నీళ్లు వదిలేలా అధికారులను ఆదేశించారని చెప్పారు. కాంగ్రెస్‌కి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు లేరని.. అందుకనే తమ పార్టీ నుంచి బలవంతంగా చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల తర్వాత కరెంట్ బిల్లు పెంచుతారని...అన్ని రకాల ఛార్జీలు పెరుగుతాయన్నారు. బీజేపీ పాలనలో అన్ని ధరలు పెంచారని ధ్వజమెత్తారు. బీజేపీ నేతలు అయోధ్య రామాలయం కట్టి , అక్షింతలు పంచి రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాముడు అందరికీ దేవుడని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలని చెప్పారు. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నలుగురు అభ్యర్థులు దానం నాగేందర్, కడియం కావ్య, పట్నం సునీత, రంజిత్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితమవుతారని అన్నారు. ఈ యాసంగిలో రైతుల ధాన్యాన్ని క్వింటా రూ. 2500కు ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉన్నత కాలం బీఆర్ఎస్ ఉంటుందని చెప్పారు. ఈ కష్టకాలంలో తమ పార్టీని వదిలిపెట్టి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఏ నాయకులను వదిలి పెట్టమని.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా.. మళ్లీ పార్టీలోకి రానివ్వబోమని హరీష్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే లీకులే, ఫేక్ న్యూస్‌లు. పాలన గాలికొదిలేసి అక్రమ కేసులతో కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొంద పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ సాకుతో హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని మాట తప్పిందని ఆరోపించారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తాం అని మోసం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ మోసాలను గ్రామాల్లో విడమర్చి చెప్పాలన్నారు. క్యామ మల్లేష్ మాస్ లీడర్. భువనగిరిలో తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్వయానా రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయిన వ్యక్తి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అని ఎద్దేశా చేశారు. అసెంబ్లీలో కొట్లాడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేశారు. కార్యకర్తలు అంతా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు.



# పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక వినిపించాలంటే బిఆర్ఎస్‌ని గెలిపించాలి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- కేపీ వివేకానందతో కలిసి పనిచేసేందుకు నాకుభారీ మెజార్టీని అందించండి: ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి.





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన 127-రంగా రెడ్డి నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి లోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తోడుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీ ఉన్నట్లయితే రెట్టింపు వేగంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతీయ పార్టీలు వారి ప్రయోజనాల కోసం పనిచేస్తాయి తప్పా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయవు అన్నారు. మన గొంతు వినిపించే నాయకుడు పార్లమెంట్లో ఉంటే మనకు వచ్చే నిధులను కొట్లాడి సాధించుకోవచ్చు అంతేకానీ జాతీయ పార్టీల అభ్యర్థులు ఉంటే వారు నాయకత్వం మాటలకు తల ఊంచడం తప్పా చేసేది ఏమీ ఉండదు అని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల విషయానికి వస్తే ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్లమెంట్లో బిఆర్ఎస్ ఎంపీ ఉంటే జరిగే అభివృద్ధిని, జాతీయ పార్టీల ఎంపీలు ఉంటే జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. 420 దొంగ హామీలతో వారంటీ లేని గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అనుభవలేమితో ప్రజలందరూ అవస్థలు పడుతున్నారని విమర్శించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుందని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా పనిచేసిన సునీత మహేందర్ రెడ్డికి మల్కాజ్గిరి సమస్యలపై అవగాహన ఏమి ఉన్నదని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ఏనాడైనా కుత్బుల్లాపూర్ కి వచ్చాడా? ప్రజా సమస్యలు ఎప్పుడైనా తెలుసుకున్నారా అని రేవంత్ రెడ్డి పని విధానం తప్పు పట్టారు.రాజకీయాల కోసం ఎన్నికలప్పుడు ప్రజల్లో తిరిగే నాయకులను కాకుండా ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో నిత్యం ప్రజల్లో ఉంటూ కుత్బుల్లాపూర్‌ను ఎంతో అభివృద్ధి చేసిన ఫుల్లీ లోడెడ్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద తో కలిసి పనిచేసేందుకు బిఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పల్లె రాంరెడ్డి సంతాప సభలో

# పాల్గొన్న మంత్రి ఉత్తం



**మునగాల,ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె రామిరెడ్డి సంతాప సభను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సంతాప సభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నివాళులు అర్పించి ప్రసంగించారు. ఉత్తమ్ మాట్లాడుతూ..... గత కొన్ని రోజుల క్రితం నారాయణ గూడెంలో ట్రాక్టర్ ప్రమాదంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె రామిరెడ్డి మరణించడం దురదృష్టకరమని, రామిరెడ్డి మరణంతో కాంగ్రెస్ పార్టీ నిజాయితీ కోల్పోయిందని, ఆయన లేని లోటు పూరించలేని దని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పల్లె రామిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని హామీని ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పందిరి నాగిరెడ్డి,మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, నారాయణ పురం గ్రామ శాఖ అధ్యక్షులు సారెడ్డి నరేందర్ రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి

### పట్టపగలే బంగారం

# షాపులో చోరీ

### -లక్షా నలభై వేల రూపాయల బంగారం చోరీ

**తుంగతుర్తి, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** తిరుమలగిరి లోని తొర్రూరు రోడ్‌లో ఉన్న శ్యాంభవి బంగారు షాపుకు మంగళవారం సాయంత్రం ఇద్దరు గుర్తుతెలియని మహిళలు షాప్ కు వచ్చి షాపులో బంగారు చెవి దిద్దులు కమ్మలు నాలుగు జతలు వాటి విలువ లక్షా నలభై వేల రూపాయల గల బంగారం కొనుగోలు చేస్తున్నట్లు నటించి యజమానిని మాటల్లో పెట్టి అట్టి నగదును దొంగిలించారు.యజమాని తల్లోజు ప్రదీప్ ఫిర్యాదు మేరకు తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్పొరేటర్ కబ్జాలపై చర్యలు తీసుకోండి

### అనుమతి లేని నిర్మాణాలను తొలగించండి


#### నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ అధ్యక్షులు ఆకుల సతీష్






**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ కార్పొరేటర్ చేపడుతున్న ప్రభుత్వ స్థలాల కబ్జాపై చర్య తీసుకొని అనుమతి లేని అక్రమ నిర్మాణాలను తొలగించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ అధ్యక్షులు ఆకుల సతీష్ అధికారులను కోరారు. నిజాంపేట్ సర్వేనెంబర్ 191 లో 125 గజాల ప్రైవేట్ స్థలం పాటు అదనంగా ప్రభుత్వ స్థలం 65 గజాలు ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణం చేపట్టాడని అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే ప్రాంతంలోని ప్రభుత్వ స్థలంలో మరో8 బేస్మెంట్లు (800 గజాలు) ఆక్రమించుకొనీ 400 గజాల్లో రేకుల షెడ్డు 59 జీవో కింద రెగ్యులర్ కాకున్న ప్రభుత్వ భూమిఆక్రమణ చేసిన ఘనత కార్పోరేటర్ కే చెల్లిందన్నారు. అక్రమ బేస్మెంట్లు నిర్మాణం చేసిన 20వ డివిజన్ కార్పొరేటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్, నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 191 నందు 125 గజాలు స్థలం జీవో 59 కింద 20 డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ భార్య పేరు మీద రిజిస్ట్రేషన్ (ప్రొసీడింగ్ నంబర్ బి/41/2015) కావడం జరిగింది. ఈ125 గజాల స్థలానికి నిజాంపేట కార్పొరేషన్ నుంచి జిం2 అంతస్తులు (ఎల్ ఆర్ నెంబర్ 162696/ఎం జెడ్ పి/0252/2022) భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా 70 గజాల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 191 నిజాంపేట్లో ఆక్రమించుకొని ,మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన జి ప్లస్ టు అనుమతికి మించి మరో రెండు అదనపు అంతస్తులు నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ, అక్రమ నిర్మా ణంపై వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సర్వే చేసి కలెక్టర్ పంపించిన రిపోర్ట్ (ఎల్ ఆర్ నెంబర్.బి/495/2023,dt 14-12-2023) ఆధారంగా డిసెంబర్ 2023 తుతూ మంత్రంగా రెవెన్యూ అధికారులు పాక్షి కంగా కూల్చివేశారు . రెవెన్యూ అధికారులు చేపట్టిన నామమా త్రపు కూల్చివేతలను కార్పొరేటర్ తన పదవిని అడ్డం పెట్టుకొనీ కూల్చి వేసిన చోట మళ్లీ పునర్ నిర్మాణం చేపట్టిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆకుల సతీష్ ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు గుర్తించిన 60 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ స్థలాన్ని స్వాధీనం చేసు కోలేదు. ఇదే అలుసుగా తీసుకున్న బిఆర్ఎస్ కార్పొరేటర్ బాలా జీ నాయక్ తన భవనం పక్కనే దాదాపు 8 బేస్మెంట్లు 800 గజాల కాళీ ప్రభుత్వ స్థలాన్ని,







ప్రభుత్వ భూమి 400 గజాల్లో రేకుల షెడ్డు నిర్మాణం 59 జీవో కింద రెగ్యులరైజ్ కాకుండా పట్టా పొందకుండానే ఆక్రమించుకొని బేస్మెంట్ నిర్మాణం చేస్తుకున్నారు. సర్వే నెంబర్ 191 నిజాంపేట గ్రామమైతే ప్రగతి నగర్ విద్యుత్ అధికారుల నుండి విద్యుత్ మీటర్లు ఏ విధంగా పొందారు. ఈ విధంగా ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని చేపట్టిన ఆక్రమణ నిర్మాణాన్ని తక్షణమే కూల్చాలని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమి కబ్జా, అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కార్పొరేటర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ్ రావు, శేషారావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవ రావు, సీనియర్ నాయకులు హను మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ అల్వాల్‌కు అందరూ కృషి చేయాలి

**అల్వాల్, ఏప్రిల్ 3 (నినాదం.న్యూస్):** అల్వాల్ డిసి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ లలో చెత్త వేసే ప్రాంతాల వద్ద బుదవారం పారిశుధ్య సిబ్బంది ముగ్గులు వేసి, చెట్లు నాటుతున్నారు. మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్ లలోని బస్తీలలో, కాలనీలలో స్థానికులతో సమావేశమై స్వచ్ఛ ఆటోలో మాత్రమే చెత్త వేయగలరని, సిబ్బంది ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా కాలనీ వాసులచే బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల, సోనీ టీషర్ సూపర్వైజర్ ప్రభాకర్, జవాన్ లు చిత్తరి, రాజు, ఎస్ఎఫ్ఏలు వెంకటేష్, స్వామి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




# 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- ఏప్రిల్ 25 వరకు నామినేషన్ స్వీకరణ
- విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 3, ( నినాదం న్యూస్):** ఈ నెల 18న లోకసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని, ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి లోకసభ ఎన్నికల ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటిని ఉంటుందని అన్నారు. నూతన కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, నామినేషన్ ఫారాలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పోటీచేసే అభ్యర్థి దేశంలో ఎక్కడైనా ఓటరుగా నమోదయివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజక వర్గంలో ఓటర్లుగా నమోదై ఉండాలన్నారు. ఓటరు జాబితాలో ఓటరుగా నమోదైనది, లేనిదీ తనిఖీ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 14 వరకు ఓటరుగా నమోదుకు అవకాశం ఉన్నప్పటికీ, ఆలస్యం చేయక వెంటనే నమోదులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 5న 52987 ఎపిక్ కార్డులు పంపిణీ చేసినట్లు, 54866 కార్డులు ప్రింటింగ్ కొరకు ఇచ్చినట్లు ఆయన అన్నారు. జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలన్నిటిలో అన్ని కనీస సౌకర్యాల కల్పనకు




చర్యలు చేపట్టామన్నారు. కనీస సౌకర్యాల కల్పనతో పాఠశాలలు బాగుపడతాయన్నారు. 600 పోలింగ్ కేంద్రాల్లో బాత్ రూమ్ కమ్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా త్రాగునీరు, నీడకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీకి చర్యలు చేపడతామన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 3620 మంది పీవో ఏపీవో లకు శిక్షణ ఇచ్చినట్లు, ఇవిఎం ల నిర్వహణపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణా కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్లు, ఇడిసి లు ఎన్నికల విధుల సిబ్బంది నుండి తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఏప్రిల్ చివరి వారంలో రెండో శిక్షణా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. ఇవిఎం ల మొదటి విడత ర్యా%శీ%డమైజేషన్ ద్వారా ఏ ఏ సెగ్మెంట్ ఏ ఇవిఎం లు వెళ్ళాలో ఆన్లైన్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామన్నారు. శిక్షణా, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు 146 ఇవిఎంల కేటాయింపు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సి-విజిల్, టోల్ ఫ్రీ 1950 పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జిల్లాలో 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 15 ఎస్ఎస్టీ, 15 ఎఫ్ఎస్టీ, పోలీసుల ద్వారా ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 54 కేసులు నమోదుచేసినట్లు, 359 లీటర్ల మద్యం, ఒక కిలో గంజాయి , 77 లక్షల 10 వేల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. 50 వేలకు పైబడి నగదుతో ప్రయాణిస్తున్నప్పుడు సంబంధిత నగదు డాక్యుమెంట్లు వెంట ఉండాలన్నారు. జిల్లాలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ శ్రీ వెంకటేశ్వరగార్డెన్‌లో జరిగిన నవ్య, విజయ్ కుమార్‌ల వివాహ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీ వి శ్రీను, ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, జగదీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ




**జవహర్ నగర్ ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** రంజాన్, ఉగాది పండుగల సందర్భంగా షర్మిల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన బియ్యం, చక్కెర, సేమియా,ఖాజు,బాదాం,చీరంజి, పిస్తా,పుచ్చ కాయ బట్టలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ రషీద్ ద్రావిడ రాబోయే ఉగాది, రంజాన్ పండుగలను దృష్టి లో పెట్టుకొని షర్మిల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు టి.షర్మిల ఆధ్వర్యంలో సామాన్య నిరుపేద ప్రజలకు ఉచితంగా నిత్యావసర సరుకుల ను పంపిణీ చేశారు. కుల మతాలకు అతీతంగ సుక్కమ బస్తీలో మంగళవారం, బుధవారం రెండు రోజులు ఉగాది రంజాన్ పండుగ లను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో టి. షర్మిల ప్రసంగించారు. తమ సంపాదనలో సగ భాగం, పేదలకు ఖర్చు పెట్టిన, తనకు తోచిన సహాయ, సహకారాలను అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసుకున్నదే షర్మిల చారిటబుల్ ట్రస్ట్ అని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో నిరుపేద విద్యార్థులకు,ఆనాద పిల్లల కు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు,బ్యాగులు, జామెంటరీ బాక్సులు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అనాద వృద్దులకు తమ ట్రస్టు ద్వారా చేపట్టిన అన్నదాన కార్యక్రమాల గురించి వెల్లడించారు.కుల,మత, ప్రాంతాలకు అతీతంగా పేదలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో హిందు, ముస్లిం పండుగ రోజున పేదలందరు సుఖ సంతోషాలతో తమ పండుగలను జరుపుకోవాలని షర్మిల తో పాటు కుటుంబ యజమాని టి.కాలేషా కోరారు. బుధవారం రోజున పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. దక్షిణ భారత దేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ రషీద్ ద్రావిడ చేతుల మీదుగా నిత్యావసర వస్తువులైన బియ్యం, చక్కెర, సెమియాలు, కొత్త బట్టలను ముందుండి షర్మిల కాలేషా పంపిణీ చేశారు.తమ ట్రస్టు ద్వారా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు స్పందిస్తూ, షర్మిల చారిటబుల్ ట్రస్టు కు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పై కార్యక్రమంలో ఎం. డి. వహీద్ షర్మిల బందు, మిత్ర బృందం పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో నీటి సమస్య రాకుండా చూస్తాము

### కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి





**జవహర్ నగర్ ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** మున్సిపల్ కార్పోరేషన్ మునిసిపల్ కమీషనర్ ఎల్ తాజ్ మోహన్ రెడ్డి నగర పాలక సంస్థ జవహర్ నగర్ పరిధిలో శానిటేషన్ పనుల నిర్వహణ, మునిసిపల్ పరిధిలో పట్టణ ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడుటకు గాను ఎన్ టి ఆర్ కాలనీ,అంబేద్కర్ నగర్, రాయన్న కాలనీ, దొండ తోట, యాదవ సంఘం కాలనీల నందు వున్నటువంటి అన్నీ బోర్లు పని చేస్తున్నాయా లేదా ఎక్కడైన నీటి సమస్య వున్న వెంటనే పరిష్కరించ వలసినదిగా మునిసిపల్ డి ఇ మాధవ చారి,సైట్ ఇంజినీర్స్ తో కలిసి పర్యవేక్షించడం జరిగినది శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్పా తో కలిసి శానిటేషన్ జవాన్లకు పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు, సలహాలు చెప్పడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

### కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట లో గౌస్, ఇమ్రాన్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పార్టీ ముఖ్య నేతలు ముస్లిం సోదరులతో కలిసి కార్పొరేటర్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు సందర్భంగా మిఠాయిలు పళ్ళు తినిపించారు .అనంతరం ఎస్.కె పాన్ ప్యాలెస్ ను కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైహింద్, నవాబ్ భాయ్, మసూద్, ఇబ్రహీం ఖాన్, మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# చదివింది ల్యాబ్ టెక్నీషియన్..చేసేది వైద్యం

- ఎండి,ఎంఎస్ పీడియాట్రిక్ అండ్ డయాగ్నస్టిక్..
- పాత బస్టాండ్‌లో ఓ ఆర్ఎంపి నిర్వాహకం ఇది..





**ఇల్లందు,ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** చదివిన చదువుకు.. చేసే పనికి ఎలాంటి సంబంధం లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్న ఓ ఆర్ఎంపి నిర్వాహకుడుపై జిల్లా వైద్య శాఖ అధికారులు ఎందుకు ఉదాసీనంగా వ్యవ హరిస్తున్నారో అర్థం కావటం లేదు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లోని ఓ వీధిలో ల్యాబ్ టెక్నీషియన్ అని బోర్డ్ ఏర్పాటు చేసుకున్న ఆర్ఎంపి అక్కడికి వచ్చిన రోగులకు ఎండి, ఎంఎస్, ఎంబీబీఎస్ చెయ్యలేని వైద్యం తాను చేస్తానంటు విద్యుత్ స్థాయిలో ప్రచారం చేసు కుంటున్నాడు.తాను రాసి ప్రిస్క్రిప్షన్‌లో హైడోస్ మెడిసిన్, స్టెరాయిడ్స్ వంటి వాటిని అందిస్తూ గంటలల్లో, రోజుల్లో వారి వైద్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాడని కొందరు వైద్యులు ఆరోపిస్తున్నారు. ఇది తెలియని రోగులు తమకక్కడికి వెళ్ళగానే గంటలోనే,ఒక రోజులోనే తగ్గిపోయిందని భావిస్తున్నారు తప్ప ఆ ఆర్ఎంపి ఇచ్చే మెడిసిన్ భవిష్యత్తులో ప్రమాదకరమని మాత్రం తెలుసుకోలేకపోతున్నరన్నారు. అయినా లాబ్ టెక్నీషియన్ వైద్యవృత్తిలో కొనసాగడమేంటి ఆయనకు జిల్లా వైద్యాధికారుల అండదండలు ఉండడమేంటి,వారి అండదండలు లేకుంటే ఆ నిర్వాహకుడుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అనే దానిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.కొన్ని రోజుల క్రితం ఈల్యాబ్‌ను తనిఖీ చేసిన జిల్లా అధికారులు వైద్యం చేయొద్దంటూ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి నేమి పట్టించుకోకుండా యధావిధిగా తన పని తీరును తిరిగి కొనసాగిస్తున్నాడు.అంటే ఆయనకు జిల్లా అధికారులు అండదండలు కానీ వచ్చిన అధికారులకు అంతో ఇంతో ఇచ్చి పంపిస్తే వారి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తారు మన పని మనం చేసుకోవచ్చన్న ధీమాతోనేమో చిన్నపిల్లల వైద్యంతో పాటు పెద్దలకు అన్ని రకాల జబ్బులను నయం చేస్తానంటూ ప్రచారం చేసుకుంటున్నాడు.జిల్లా హైదరాబాద్ స్థాయిలో కూడా చెయ్యలేని వైద్యాన్ని తాను చేస్తానంటూ ఇల్లందులో తన వైద్యానికి ఎదురు లేదంటూ కష్టపడి చదివిన ఎంబిబిఎస్,ఎంఎస్,ఎండి వైద్యులకు సవాల్ విసిరుతున్నారు.ఏది ఏమైనా ఒక ల్యాబ్ టెక్నీషియన్ వైద్యుడు అవతారం ఎత్తి ప్రజల ప్రాణాలతో పాటు ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారుల ప్రాణాలతో సైతం చెలగాటమాడుతున్న ఈ ప్రబుద్ధుడు పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా వైద్యాధికారులపై ఉంది.ఇదే విషయమై ఎంబిబిఎస్,ఎండి వైద్యులు జిల్లా,రాష్ట్ర వైద్య ఉన్నతాధికారులకు వైద్యశాఖ కమిషనర్ కి లిఖితపూర్వకంగా ఇలాంటి ల్యాబ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది.

## మౌలిక సదుపాయలను 15లోగా పూర్తి చేయాలి

**- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతం**



**ఖమ్మం, ఏప్రిల్ 3, ( నినాదం న్యూస్):** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు ఏప్రిల్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు,అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎల్ఇడి లైట్లు, గదికి కనీసం రెండు ఫ్యాన్ల ఏర్పాటు ఉండాలన్నారు. టాయిలెట్లు వాడుకలో ఉండి, రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట వీధి లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరే వేరే వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెయింటింగ్ అవసరమున్నచోట, చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 23 నాటికి పాఠశాలలు సెలవు దినాలు ప్రారంభమవుతాయని, అప్పుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని, కావున ఏప్రిల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. విద్యుద్దీకరణకు సంబంధించి, వ్రేలాడే వైర్లకు పైపింగ్ చేపట్టి నీట్ గా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఎన్నికల వసతుల్లాగా కాగా శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పన చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు, పాఠశాలల రూపురేఖలు చూసి సంతోష పడుతారని, పిల్లల నమోదులు పెరుగుతాయన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఇఓ వినోద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరుకు మరమ్మతులు



**ఆళ్లపల్లి ఏప్రిల్ 3 నినాదం న్యూస్:** వేసవికాలంలో ప్రతి గ్రామంలో నీటి అవసరాలను నీటి సౌలభ్యతను గుర్తించి ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా ఉండాలని ముందస్తుగా స్థానిక ఎంపీడీవో రమాదేవి ఆదేశాల సారంగా ఎంపీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు సమన్వంతో మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలోని పలు గ్రామాలలోని మంచినీటి బోర్లకు మరమ్మతులు చేపడుతున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం జిన్నెలగూడెం గ్రామంలోని మంచినీటి బోరుకు మరమ్మతులు నిర్వహించారు.

# కాంగ్రెస్ బ్యానర్ శాశ్వతం

**పదవులు వ్యక్తులు శాశ్వతం కాదు... తుక్కుగూడ సమాయత్త సమావేశంలో ఎమ్మెల్యే**





**మణుగూరు ఏప్రిల్ 3 ( నినాదం న్యూస్)** : రాష్ట్రంలో కేంద్రంలో ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ బ్యానర్ శాశ్వతంగా ఉంటుందని కానీ పదవులు వ్యక్తులు శాశ్వతం కాదని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం మణుగూరు డివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తుక్కుగూడ సమయాత్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ.......




ఈనెల 6న హైదరాబాద్ లో తుక్కుగూడ ప్రాంతంలో జరిగే భారీ బహిరంగ సభ ను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడి లా పని చేయాలని ఆయన అన్నారు. సభకు అన్ని గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తు లో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీ లతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పెద్దలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక ఆధ్వర్యంలో అన్ని గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో 15,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు కూడా తీసుకొని వచ్చామని ఆయన తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీకి ప్రభుత్వం 20 కోట్లు గ్రాంటుగా నిధులు విడుదల చేసిందని వాటితో డ్రైనేజీలు సిసి రోడ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. అలాగే తాగునీటి కోసం 15 కోట ప్రభుత్వం మంజూరు చేసిందని అన్ని గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి మణుగూరు పర్యటనలోని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. అశ్వాపురం మండలంలో పెండింగ్‌లో ఉన్న వట్టి వాగు తుమ్మల చెరువు పై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి సాగునీరు అందిస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులకు మీరు నింపి 15వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. నిరుపేదలకు అందించే ఆపద సమయంలో ఇచ్చే సీఎంఆర్ చెక్కుల్లో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అనుచరులు లక్షల రూపాయల గోల్ మాల్ చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల ప్రభుత్వము సిఎంఆర్ చెక్కులపై విచారణ చేపట్టుగా పినపాక నియోజకవర్గం భారీ ఎత్తులో కుంభకోణం జరిగినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు అని తెలిపారు. బాధ్యులైన మాజీ ఎమ్మెల్యే అనుచరులను అరెస్టు కూడా చేయడం జరిగిందని అని తెలిపారు. ఎంతోకాలంగా గిరిజనులు ఎదురుచూస్తున్న పోడు భూములు అన్నిటికీ పట్టాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారని అని పేర్కొన్నారు. మే 13న జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఐటీసీలో 3000 ఉద్యోగాలు కల్పిస్తాం ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్.. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని, తద్వారా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని మహబూ బాద్ పార్లమెంట్ అభ్యర్థి పో రికా బలరామ నాయక్ అన్నారు. డివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తుక్క గూడ సమాయత్త సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కలకత్తాలో ఐటీసీ సంస్థ సంప్రదింపులు జరిపి నిరుద్యోగ యువకులకు భద్రాచలం ఐటిసి ఫ్యాక్టరీలో 3000 ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పటికే గతంలో కలకత్తాలో ఐటీసీ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి భూనిర్వాసితులకు 40 కోట్ల రూపాయల నష్టపరిహారం బాధితులకు అందించడం జరిగిందని అని తెలిపారు. పార్లమెంటు స్థాయిలో ఎల్ డబ్ల్యూ స్కీం నుంచి నిధులు తీసుకొని వచ్చి పులుసుబంత ప్రాజెక్టు రోడ్లు అభివృద్ధి సాగునీరు ప్రాజెక్టులు చెక్ డ్యాములు నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పెండింగ్లో ఉన్న గుండాల మండలంలో బొగ్గు బావులు నిర్మించి అక్కడ స్థానికులకు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు రైల్వే లైన్ ను పొడిగించే ప్రతిపాదన కూడా సిద్ధంగా ఉంచామని ఆయన తెలిపారు. అలాగే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ కల్పిస్తూ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన వేడుకున్నారు. సమావేశంలో టీపీసీసీ సభ్యులు తాళ్లూరు చక్రవర్తి మైనార్టీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్ మణుగూరు మండల అధ్యక్షుడు నవీన్ పినపాక మండల అధ్యక్షుడు గుడిసెల రామనాథం అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి విశ్వం కరగ్గూడం మండల అధ్యక్షుడు ఇగ్బాల్ హుస్సే న్ గుండాల మండల అధ్యక్షుడు చారి బూర్గంపాడు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అశ్వాపురం ఎంపీపీ సుభాన్ కరగ్గూడం జడ్పిటిసి కొమరం కాంతారావు మణుగూరు వైస్ ఎంపీపీ కేవీ రావు ఐ ఎన్ టి సి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** తెలంగాణ జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మూల రాము, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సమక్షంలో మంగళవారం బిజెపి పార్టీలో చేరారు. బండి సంజయ్ మూల రాముకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రాము మాట్లాడుతూ విశ్వ గురువుగా ఉండే భారతదేశానికి పునర్ వైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేసేందుకు బిజెపిలో చేరినట్లు ఆయన తెలిపారు. అవినీతి రహిత పాలన కోసం అహర్నిశలు పాటుపడుతున్న బిజెపిలో కొనసాగుతానని అన్నారు. భారతదేశ సనాతన ధర్మాన్ని కాపాడటం బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, దొంగల కొమురయ్య, కిషన్ మూర్చ జిల్లా అధ్యక్షులు గండు సారయ్య తదితరులు ఉన్నారు.

# యస్‌బిఐటిలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు




**ఖమ్మం ఏప్రిల్ 03, ( నినాదం న్యూస్ ):** విద్యార్థినిలు, స్త్రీలు పరిచయంలేని వ్యక్తుల కాల్స్, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డియస్‌పిసి. హెచ్ఆర్‌వి. ఫణీందర్ తెలిపారు. క్యూఆర్ స్కాన్, మెసేజ్‌లలో వచ్చే లింక్ పై క్లిక్ చేయడం, ఒ.టి.పి వంటి విషయాలలో కూడా జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. వీటి వలన ఆర్థిక నష్టంతోపాటు పరువు నష్టం కూడా సంభవిస్తుందని వారు తెలిపారు. బ్యాంకింగ్ లావాదేవీలు జరిపేటప్పుడు ఒకటికి రెండు సార్లు సరిచూసుకో వాలని వారు సూచించారు.ఈ దశాబ్దంలో నేరాలు అధికంగా అంతర్జాలాన్ని ఉపయోగించి జరుగుతున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సైబర్ నేరాలపై అన్ని తరగతుల వారు అవగాహన కలిగి ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. పరిచయం లేని వారి కాల్స్, టెక్ట్స్ సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని వారు విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. అంతర్జాలంలో అభించే యాప్పు వినియోగించడం వల్ల ఎన్నో నేరాలు నమోదు అవుతునట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ప్లేస్టోర్లో లభించే గేమ్ యాప్స్ మరియు నగదు గెలుపొందే యాప్పై జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. ఇటువంటి యాప్స్ వినియోగదారుని ఆకర్షించేందుకు ఎన్నో ఎత్తుగడలు అవలంభిస్తామని వారు తెలిపారు.ఖమ్మం పోలీస్ కమీషనరేట్ సైబర్ క్రైమ్ విభాగము వారి సహకారంతో నిర్వహించిన ఈఅవగాహనా సదస్సు విద్యార్థులను అప్రమత్తం చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. మార్ఫింగ్, హాకింగ్, సోషల్ ఇంజనీరింగ్ అటాక్స్, మాల్వేర్స్ వంటి అనే అంశాలపై అవగాహన కల్పించామని వారు తెలిపారు.

సమాజాన్ని సైబర్ నేరాలపై అప్రమత్తం చేసే యాప్పు విద్యార్థులు తయారు చేయాలని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కమిషన్ నిర్దేశించిన

## మార్గదర్శకాలను పాటించాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్.**



**ఖమ్మం, ఏప్రిల్ 3, ( నినాదం న్యూస్ ):** ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్లకు సంబంధించిన 1459 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ల మెదటి ర్యాండమేజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన అన్నారు. ర్యాండమైజేషన్ ప్రకారం ఇవిఎంలను వేరుచేసి, భద్రత నడుమ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారంతో సంబంధిత స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు తెలిపారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్ల కు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా సెగ్నెంట్ కు సంబంధించి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలిక రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతినిలయం హైస్కూల్ లో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ కు 146 ఇవిఎం లను కేటాయించామన్నారు. ఈనెల 18 న నోటిఫికేషన్, 25 వరకు స్వీకరణ, 26న స్క్రూటిని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 8 నుండి హెల్ప్ డెస్క్ ప్రారంభించి, నామినేషన్ల ఫారాలు అందజేస్తామని, నామినేషన్ల దాఖలుకు ఇసిఐ నుండి వచ్చిన ప్రింటెడ్ ఫారంలు అందజేస్తామన్నారు. పోటీచేయు అభ్యర్థులు, దేశంలో ఎక్కడైనా ఓటుహక్కు కలిగివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని అన్నారు. ఓటు నమోదుకు ఏప్రిల్ 15 న చివరి గడువు ఉన్నప్పటికి, అప్పటి వరకు వేచిచూడక వెంటనే దరఖాస్తుచేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఫైనల్ పబ్లికేషన్ రాగానే కాపీ అందజేస్తామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు, దీనిపై ఏజెంట్లకు అవగాహన కల్పించాలన్నారు. 85 సంవత్సరాలు పైబడినవారు, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మహమ్మద్ జావిద్ , బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధులు పాలడుగు టిఆర్. కృష్ణప్రసాద్, కొండబాల కరుణాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భూ దందాలపై విచారణ జరిపించాలని

## మంత్రి తుమ్మలకు వినతి



**ఖమ్మం ఏప్రిల్ 3, ( నినాదం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో యద్దేచ్ఛగా భూ దందా కొనసాగించిన కొందరు వ్యక్తులు కొత్త ప్రభుత్వం ఏర్పడినా కూడా తమ దందాను కొనసాగిస్తున్నారని, వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బుక్యా ఉపేంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు మంగళవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రాన్ని సమర్ధించారు. ఆమె మాట్లాడుతూ రఘునాథ మండలంలోని ఉదయ నగర్‌లో సర్వే నెంబర్ 192 లో పేదలకు కేటాయించిన సుమారు 400 ఇళ్లను అక్కడి సర్పంచ్ సర్పంచ్ భర్త ఉప సర్పంచ్ తో పాటు మరికొందరు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో అధికారులతో కుమ్మక్కై ఒక్కో ప్లాట్ ను సుమారు లక్ష రూపాయలు చొప్పున అమ్ముకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వారు ఇంకా తమ భూ దందాను కొనసాగిస్తున్నారని విమర్శించారు. పేదలకు కేటాయించిన ఆ ప్లాట్ లను వెంటనే స్వాధీన పర్చుకోవడం తోపాటు సర్పంచ్ ఉప సర్పంచ్ మరి కొందరు వ్యక్తులపై క్రిమినల్ తీసుకోవాలని సూచించారు. అలాగే వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారుల పాత్ర గురించి విచారణ నిర్వహించి, వారిపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ మొత్తం అంశాలను వినతి పత్రంలో పేర్కొన్నామని , ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో మీరు నాని సావిత్రిబాయి పూలే మహిళా సంఘం , సావిత్రి మాత సైన్యం నాయకులు ఝాన్సీ , లక్ష్మి ,కవిత ,చందు , కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, సిపి



**ఖమ్మం, ఏప్రిల్ 3, (నినాదం న్యూస్):** లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. మీడియా సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అదనపు పిఆర్వో వి. శ్రీనివాసరావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**కోదాడ, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ, ప్రజా గొంతుకలుగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, త్వరితగతిన ఇండ్ల స్థలాలు మంజూరు అయ్యేలా చూడాలని నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తంకుమార్ రెడ్డికి సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంతకాల తో కూడిన వినతిపత్రం మంగళవారం రాత్రి అందజేశారు. కోదాడ పట్టణంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రిని జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇబ్బందులను అంజన్ గౌడ్ మంత్రి



ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. గత కొంతకాలంగా కోదాడ పట్టణంలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలామంది ఇప్పటికీ అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని,ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నామని, ఎన్నికల ప్రచారంలో సైతం ఈ విషయం మీ దృష్టికి తీసుకు వచ్చామని గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున, ఆదేశాలు ఇవ్వలేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తానని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జి హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాంధీ,కోట రాంబాబు, సిహెచ్ సురేష్,ఎం సురేష్ టి నాగరాజు, కే సైదులు, సిహెచ్ శ్రీకాంత్, టి లక్ష్మణ్, గోపాల్ ,జి రాము, షేక్ నజీర్, కె వాసు, సంపత్, సిహెచ్ , ఎల్ రమేష్, కే నరేష్, శ్రీహరి, వేణుగోపాల్, లింగయ,బసవయ్య, శీను, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మండల ఏపీవో గిరి హరీష్



**మల్హర్ రావు, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు పూడికతీత పనులను సందర్శించిన ఏపీవో గిరి హరీష్ మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేస్తే ఈ ఆర్థిక సంవత్సరం దినసరి వేతనం 272 నుండి 300 రూపాయలు పెరగడం జరిగిందని,ప్రతి ఒక్క జాబ్ కార్డు కి ఒక్క రోజుకి 300 రూపాయల చొప్పున 100 రోజులకు 30 వేల రూపాయలు పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత మరియు మేట్ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన మొగిలయ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
పద్మశ్రీ పురస్కార గ్రహీత, కిన్నెర కళాకారుడు దర్శనం మొగిలయ్య సోమవారం హైదరాబాద్ లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసి, తాను ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులను మంత్రికి వివరించి చేయూతనివ్వాలని విన్నవించారు.ఆరోగ్యం సహకరించక, ఆర్థికంగా ఆదుకునేవారు లేక, తాను అనుభవిస్తున్న కష్టాలను మొగిలయ్య మంత్రికి వివరించారు. మొగిలయ్య దుస్థితిని విన్న మంత్రి సురేఖ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

**నూతనకల్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మండల అధ్యక్షురాలు భూరెడ్డి కళావతి అధ్యక్షతన సమావేశంలో కొందరు అధికారులు సమావేశానికి వచ్చామా వెళ్ళామా అన్నట్లు ఉంటే ప్రజాసమస్యల పై అధికారులను సభ్యులు ప్రశ్నించారు. ముఖ్యంగా వెలుగు (సెర్ఫ్) శాఖ ఏపీఎం కరుణాకర్ పై ఎంపీటీసీ పన్నాల రమ ప్రశ్నించారు. రైతులకు ఇవ్వవలసిన సంబంధించిన పనిముట్లు, హార్వెస్టర్,పెట్రోల్ పంపు నిధులు లెక్కలు చెప్పాలని పట్టుపట్టారు.మహిళా ఉత్పత్తిదారుల సంఘంలో పార్ట్ టైం ఉద్యోగికి జీతం ఇవ్వడం లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజాప్రతినిధులు,అధికారులు సమయపాలన విధిగా పాటించాలని ఎంపీడీవో సునీత అన్నారు. ఈనాటి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ,ఎంపీటీసీ సభ్యులు సజ్జన్ నాయక్,నరేష్ , మండల విద్యాధికారి రాములు నాయక్, మిషన్ భగీరథ ఏఈ అశోక్, గుండ్రావు, వివిధ శాఖ అధికారులు,కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయండి

- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**కోదాడ, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ఏప్రిల్ నెలలో జన్మించిన మహనీయుల జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు ఆయన కోదాడలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన భారతరత్న, భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతిని, ఏప్రిల్ 11న బీసీల కోసం అట్టడుగు వర్గాల కోసం ముఖ్యంగా ఆడపిల్లల చదువుల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన బీసీల జాతిపిత మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతిని జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు మరియు గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ప్రజలకు సేవ చేయడం ద్వారానే చరిత్రలో మిగిలిపోతారని మహనీయుల



జీవితాలను పరిశీలన చేస్తే అర్థమవుతుందని, ప్రజాహితమే తమ హితంగా భావించి ఆ మహనీయులు చేసిన త్యాగాలను వారి సేవా నిరతిని వారి అకుంఠిత దీక్ష వారి త్యాగాలను నేటి తరం యువతకు అందించాలని అన్నారు. జగ్జీవన్ రావ్ జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆలోచన విధానాలను అనుసరిస్తూ మన దేశ ప్రజాస్వామ్యాన్ని లౌకిక వాదాన్ని కాపాడుకుంటూ దేశంలోని ప్రతి ఒక్కరూ దేశ సమైక్యతకు సమగ్రతకు అంకితం కావాలని ఆయన కోరారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరైన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వరంగల్ ను ప్రగతి పథంలో నడిపిస్తామని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిరూపించుకున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.గ్రేటర్ వరంగల్ జిల్లా కరీమాబాద్ లోని 32, 33 డివిజన్ల పరిధిలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి మంత్రి సురేఖ హాజరయ్యారు.బొడ్రాయిలకు నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంత ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన స్వల్ప కాలంలోనే ఐదు గ్యారంటీలను అమలు చేసి ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతను చాటుకున్నదని అన్నారు. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో ప్రజలకు ఉపయోగపడే ఏ పనీ చేయని



బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలు ఏమైందంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జనంలో మరింత దిగజారిపోతున్నదని మంత్రి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత ఏమాత్రం లేదని తేల్చి చెప్పారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో తెలంగాణ ఉజ్వలంగా ఎదుగుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, డివిజనుల ప్రజలు, కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించనున్న పిఓలు, ఎపిఓలకు 4, 6 తేదీల్లో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం హాలులో ఏప్రిల్ 4, 6 వ తేదీల్లో పీఓ, ఏపీవోలకు శిక్షణా కార్యక్రమంపై సిబ్బంది మేనేజ్మెంట్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, సిపిఓ, మత్స్య శాఖ, డిపిఓ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మాస్టర్ ట్రైనర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఓ, ఎపిఓలకు ఏప్రిల్ 4 మరియు 6 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది అందరూ శిక్షణకు హాజరయ్యేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణా కార్యక్రమాలకు హాజరు కాకుండా ఎలాంటి మినహాయింపు లేదని తప్పని సరిగా హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. శిక్షణకు విచ్చేయు సిబ్బంది ఉదయం 10 గంటల వరకు ఆయా కేంద్రాలకు చేరుకుని హాజరు ఫారంలో సంతకం చేయాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం రెండు విడతల హాజరు తీసుకోవాలని, గైర్హాజరైన సిబ్బంది జాబితా అందచేయాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి హై స్కూల్ లో శిక్షణా కేంద్రాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోనే శిక్షణా కేంద్రాలు ఉన్నందున సిబ్బంది



క్రమశిక్షణ పాటించి నిర్దేశిత సమయంలోగా చేరుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి అనుమతి లేకుండా ఎవరైనా శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైతే ఎన్నికల సంగం నిబంధనలు మేరకు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. పీఓ, ఎపివోలకు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేందుకు ఫారం 12, విధులు కేటాయించిన ఉత్తర్వులు ప్రతి, ఎన్నికల సంగం గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)తో పాటు ఫారం 12 నందు ఓటు హక్కు కలిగిన పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాలు, పోలింగ్ స్టేషన్ నంబర్, ఓటరు జాభితాలోని క్రమసంఖ్య తప్పని సక్రమంగా నమోదులు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు శామ్యూల్, అవినాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడీవోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంకుర్ సీడ్స్ వారి భాస్కర్ మొక్కజొన్న రైతు క్షేత్ర ప్రదర్శన



**కేసముద్రం, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ఇనుగుర్తి గ్రామంలో రైతు సింగం రమేష్ చేను వద్ద వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు మొక్కజొన్నలు చూడటం జరిగింది, ఈ కార్యక్రమంలో కంపెనీ టి ఎస్ ఎం నాగేంద్రబాబు మాట్లాడుతూ ఈ విత్తనం రైతులకు మేలు రకం అని పొడవు గా వస్తుంది, కలరు బాగా ఉంటుంది, మార్కెట్లో రేటు ఎక్కువగా పడుతుంది, అని ఎత్తు పెరగదు మరియు గాలికి వానకు అడ్డం పడదు చాలా మంచి విత్తనం భాస్కర్ విత్తనం అని చెప్పారు. రైతులు కూడా ఈ విత్తనం చాలా లాభం చేకూరుస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ నాగేంద్ర ఏజెన్సీ వరంగల్ డీలర్, రాము కంపెనీ ప్రతినిధులు రాపాక శ్రీనివాస్ ,గండి శ్రీనివాస్ మహమ్మద్ పాషా, రాజేందర్, రాజు, మరియు రైతులు కొట్టం మహేందర్, బుచ్చిరెడ్డి నరసయ్య, ఇంకా కొంత మంది రైతులు పాల్గొన్నారు.


# అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ర్యాండమైజేషన్

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) రాండమైజేషన్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని ఆమె రాజకీయ పార్టీల ప్రాతినిధులతో కోరారు. లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.
రాండమేషన్ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉన్నాయా? అని జిల్లా కలెక్టర్ పార్టీల ప్రతినిధులను అడుగగా,రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎటువంటి అనుమానాలు లేవు అని సమాధానం ఇవ్వడంతో ఈవీఎంల మొదటి రాండమేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవీఎంల గోడౌన్ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్,6 నియోజకవర్గాల ఏఆర్వోలు హాజరు కాగా, రాజకీయ పార్టీల తరఫున బిజెపి అధికార ప్రతినిధి లింగస్వామి, కాంగ్రెస్ ప్రతినిధి జూలకంటి సైదిరెడ్డి, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బి ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా,ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్



సెక్రెటరీ యారా శ్రీను తదితరులు హాజరయ్యారు.

## పాలేరుకు నీటిని తరలించడం సరికాదు



**కోదాడ, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలలో త్రాగునీటి కోసం సాగర్ నీటిని విడుదల చేసిన అధికారులు నల్లగొండ, సూర్యాపేట జిల్లాలలో కాలువకు అనుబంధంగా ఉన్న తూములను మూసివేస్తూ, కాల్వపై ఉన్న కరెంటు మోటార్లను తొలగిస్తూ కేవలం ఖమ్మం జిల్లా పాలేరుకు నీటిని తరలించడం న్యాయం కాదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. అనంతగిరి మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తూములు తెరిస్తే కేసులు పెడతామని అధికారులు బెదిరింపు ధోరణిలో హెచ్చరించడం సమంజసం కాదని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న కుంటలు, చెరువులను కూడా లిఫ్ట్ ల ద్వారా నింపి త్రాగునీటి సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని అన్నారు. సాగర్ కాలువ ఒక్క జిల్లాకే పరిమితమైనది కాదని చెప్పారు. గతంలో రైతులపై కేసులు పెట్టి సాగర్ నీటిని పాలేరుకు తీసుకెళ్లిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని, అధికారుల తీరు ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నదని ఆరోపించారు. సాగర్ ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల ద్వారా అన్ని కుంటలు, చెరువులను నింపి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

## అనుమతులు లేని వాటర్ ప్లాంట్‌లకు పెనాల్టీ

- 4 వాటర్ ప్లాంట్ లకు రూ.80 వేల జరిమానా

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**



నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నగరం లో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌లపై బల్దియా శానిటేషన్ అధికారులు కొరడా ఝులిపించారు. బుధవారం బల్దియా పరిధి లోని సుమారు 50 వాటర్ ప్లాంట్‌లలో ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ నేతృత్వం లో తనిఖీలు నిర్వహించి నీటి స్వచ్ఛత ప్రమాణాలు పాటించని ప్లాంట్‌లు, అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న, ల్యాబ్ నివేదికలను సక్రమంగా నిర్వహించనందుకు నోటీసులు జారీ చేసినట్లు ముఖ్య ఆరోగ్యాధికారి తెలిపారు.ఈ సందర్భంగా నగర పరిధిలోని గోకుల్ నగర్, ఇందిరా నగర్ గోపాల్‌పూర్ ప్రాంతాల్లోని 4 వాటర్ ప్లాంట్‌లను సందర్శించిన నేపథ్యం లో నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్‌లకు కమీషనర్ ఆదేశాల మేరకు రూ 80,000 జరిమానా విధించి నోటీసులు జారీ చేయడం జరిగిందని, నోటీసులు స్వీకరించిన వాటర్ ప్లాంట్ నిర్వాహకులు 7 రోజుల్లో అనుమతులు పొందాల్సి ఉంటుందని, అనుమతులు పొందని వాటర్ ప్లాంట్‌లపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టడం తో పాటు అట్టి ప్లాంట్ లను మూసి వేయడం (సీజ్) జరుగుతుందని సిఎంహెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్, గోల్కొండ శ్రీను, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**



మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నిమ్మగూడెం గ్రామానికి చెందిన కొందరు గుడుంబా తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి అధిక మొత్తంలో గుడుంబా తయారుచేస్తున్నారనే సమాచారం మేరకు సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు మహాముత్తారం (అడవి ముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు. దాడుల్లో సుమారు 2700 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేయడంతో పాటు 70 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి పలువురు పైన కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎవరైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వారు చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని, అలవాటుగా ఈ రకమైన కార్యక్రమాలకు చేసినట్లయితే వారి పైన పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్ లు పాల్గొన్నారు

## సైబర్ నేరాల నియంత్రణ లక్ష్యంగా పనిచేయాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**



పెరిగిపోతున్న సాంకేతికతకు తగ్గట్టుగానే, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రతీ పోలీస్ స్టేషన్ లో ఒకరిని సైబర్ వారియర్ గా నియమించి వారికి మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు అందజేయడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన%శీ%గా సైబర్ క్రైమ్ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎన్. సుభాష్ బాబు, ఎస్పి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరాలను నియంత్రించడం, ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే అన్ని స్థాయిల పోలీస్ అధికారులు సైతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ క్రైమ్స్ పట్ల మరింత అవగాహన కలిగి వుండాలని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ సెక్యూరిటీ ప్రతినిధిని కేటాయించామని, సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ, ఎన్ సి ఆర్ పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి , డిసిఆర్ బి1930 ఇన్స్పెక్టర్లు వసంత్ కుమార్, రామకృష్ణ, సైబర్ సెల్ కో- ఆర్డినేటర్ స్వామి గౌడ్, పాల్గొన్నారు.

# అబద్ధపు హామీల కాంగ్రెస్‌ను ఓడించాలి

- కాంగ్రెస్ పాలనలో కరువు, విద్యుత్ సమస్యలు
- భారాసను భారీ మెజార్టీతో గెలిపించాలి
- డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాస ల మధ్య జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల్లో భారాస విజయం ఖాయమని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోసపోయారన్నారు. గత పదేళు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నారని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరించి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలపై భారాస నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయన్న ఆయన సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు చావు అంచుల్లోకి వెళ్తున్నారని అవేదన చెందారు. గతంలో ఎంపీ,ఎమ్మెల్యేగా పనిచేసిన మల్లు రవి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు.భారాస ఎంపీగా గెలిచి పార్టీ మారిన రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని బిజెపి ఎంపీగా గెలిపిస్తే 600 ప్రశ్నలు అడుగగలడానని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ మంత్రి బీఆర్ఎస్ నేతలను భయభ్రాంతులకు గురి చేసి, కాంగ్రెస్ లో చేర్చుకుంటూ భారాసను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడమంటే తెలంగాణ ఉద్యమ కారులను అవమానించడమేనన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కేవలం రెండు శాతం ఓట్లేనని తెలిపిన ఆయన కాంగ్రెస్ నాయకులు అధికారం రాగానే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ కాంగ్రెస్ నాయకులు అధికారం అండతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలపై పోలీసులు



పెట్టే అక్రమ కేసులపై అవసరమైతే నల్ల కోట్లు తొడుక్కొని కోర్టుల్లో వాదించేందుకు తాను, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా గత ప్రభుత్వ హయాంలో ఎంతో మంది పేద పిల్లలను కార్పోరేట్ స్థాయిలో సంక్షేమ గురుకులాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేలా కృషి చేశారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ లను చిత్తుగా ఓడించి నాగర్ కర్నూల్ లో లో భారాస అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయి చంద్, పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు అభిలాశ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి ,మాజీ జెడ్పిటిసి భీముడు పలువురు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేసిన పాపాల ఫలితమే ప్రస్తుత కరువు

- ఎమ్మెల్యే, బాలు నాయక్

**చింతపల్లి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో ఏర్పడిన ప్రస్తుత కరువు పరిస్థితికి కారణం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పాపాలేనని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఆయన స్వగృహంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలానుగుణంగా వర్షాలు వస్తాయే తప్ప, ఏ ప్రభుత్వం కూడా వర్షాలు కురిపించదన్న విషయాన్ని కేసిఆర్ కు కూడా తెలవకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు కెసిఆర్ చేసిన పాపాల ఫలితమే కరువు పరిస్థితికి దారితీసిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి కనీసం మూడు నెలలు కూడా గడవకముందే ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెటీలలో భాగంగా ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు.80 వేల పుస్తకాలు చదివిన పెద్ద మనిషికి వర్షాకాలం ఎప్పుడొస్తుందో, ఎండాకాలం ఎప్పుడొస్తుందో తెలియకపోవడం విచారకరమని ఆయన అన్నారు.కేసిఆర్ చేసిన పాపాల ఫలితంగానే కరువు వచ్చిందన్న విషయాన్ని ప్రజలు గ్రహించారని తెలిసి, దిక్కుతోచని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ పై విష ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను చేసిన ప్రతి పాపాన్ని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టాలని చూస్తున్న కేసీఆర్ కు రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు. విద్యుత్ అంతరాయ పరిస్థితిని కూడా కాంగ్రెస్ పార్టీకి పూయడం కేసీఆర్ మూర?త్వానికి నిదర్శమని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూనే ఉన్నారని ఆయన



తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తున్నామని ఆయన తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తాగునీరు అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ప్రజలు కూడా వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని, అప్రమత్తంగా ఉండాలని , నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు గెలవబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో చందంపేట మండల జెడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్ , నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సీరజ్ ఖాన్ , యువజన అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ,మాజీ సర్పంచ్ పున్నా వెంకటేష్ , ఉజ్జిని నరేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా దంపతుల వివాహ వార్షికోత్సవం



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలోని వారి నివాసంలో గీసుగొండ మండల బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాలతో సత్కరించి పెళ్లిరోజు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, బి ఆర్ ఎస్ నాయకులు వీరగోని రాజకుమార్,పుంద్ర జైపాల్ రెడ్డి,కార్పొరేటర్లు సుంకరి మనీషా శివకుమార్,గద్దె బాబు,సొసైటీ చైర్మన్లు రడం శ్రీధర్,కొల్లూరు రవీందర్,మండల వీరస్వామి,యూత్ నాయకులు కోట ప్రమోద్,సిరీస్ శ్రీకాంత్,గంగుల నాగరాజు,గొనె నాగరాజు,ఐలోని అభిషేక్,మంద రాజేందర్,చల్లా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రి మండల నుంచి భర్తరఫ్ చేయాలి

- ఉత్తమ్ కుమార్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశద్రోహిలా మాట్లాడుతున్నారని, ఆయన్ను మంత్రి పదవిని నుంచి భర్తరఫ్ చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బిజెపి కార్యాలయంలో ఎంపీ అరవింద్ విలేకరులతో మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ ఎన్ ఆర్సీ అమలు చేయమని ఏ హోదాతో అధికారికంగా చెప్పారని ప్రశ్నించారు. మొన్నటి వరకు ఎంపీగా ఉన్న ఉత్తమ్ పార్లమెంటు గౌరవాన్ని కించపరిచాడన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది అన్నారు. సీఎఏ ని అమలు చేయాలని దేశానికి స్వతంత్రం వచ్చిన సమయంలో నెహ్రూ ప్రభుత్వమే చెప్పింది అన్నారు. ముస్లిం ఓట్ల కోసమే కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది అన్నారు. దేశంలో దేశద్రోహులు రావడానికి ఎన్ ఆర్ సి వద్దని మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశద్రోహ చర్యకు పాల్పడ్డాడు అతని రాష్ట్ర మంత్రివర్గం నుంచి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ సమగ్రత కోసం శాంతి సామరస్యాల కోసం పార్లమెంటు చేసే చట్టాలను అందరూ గౌరవించాల్సిందే అన్నారు. ఉత్తమ్ వ్యాఖ్యలపై సీయం రేవంత్ స్పందించాలి అనీ కోరారు. రాష్ట్రం




బాగుండాలంటే నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల్లో కాంగ్రెస్ ని ఓడించాలి అని అరవింద్ పిలుపునిచ్చారు. ఉత్తమ్ మాటలు దేశద్రోహం కిందకి వస్తాయి. మంత్రి పదవికి ఉత్తమ్ రాజీనామా చేయాలి.బాధ్యత గల రాష్ట్ర మంత్రి పదవిలో ఉండి ఉత్తమ్ మాట్లాడిన మాటలు ముమ్మాటికి దేశద్రోహమే అన్నారు. ఎన్ఆర్సి సిసిఏ అమలుపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని సీయం రేవంత్ క్లారిఫై చేయాలి అన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేఖంగా వ్యవహరిస్తున్న మంత్రి ఉత్తమ్ పై ఫిర్యాదు చేస్తాం అన్నారు. పైలట్ గా పనిచేసిన ఉత్తమ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఓ కళంకం అన్నారు. గత 75 ఏళ్లుగా కాంగ్రెస్ దేశానికి శత్రువుగా, భారంగా మారింది అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన గోలి నాగరాజు కుమారుడు ప్రథమ పుట్టినరోజు వేడుకలను జయ ప్రియ గార్డెన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ , మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి ,పీఏ పల్లి మండల అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ , తేర సత్యం రెడ్డి , సతీష్ రెడ్డి , కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ ఎం నగేశ్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ఇన్ స్పెక్షన్ చేయడం జరిగింది. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం కోసం వచ్చిన మహిళను ఆరోగ్యం గురించి, వైద్య సౌకర్యాల గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం లోని గదులన్నీ పరిశీలించి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వోఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

**తాగునీటి సరఫరాపై తహశీల్దార్ కార్యాలయంలో ఆరా..**

మండలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గోపాల్ పేట తహశీల్దార్ కార్యాలయంలో తాగు నీటి పై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు తాగునీటి ఇక్కట్లు దరి చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి డిమాండ్, సరఫరాకు సంబంధించిన వివరాల్ని ఎంపీవోతో అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటికి కొరత ఉన్న సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

**గోపాల్ పేట మిషన్ భగీరథ పంప్ హౌజ్ సందర్శన**

గోపాల్ పేట మండల పరిధిలోని మిషన్ భగీరథ పంప్ హౌజ్ ను కలెక్టర్ సందర్శించారు. పంప్ హౌజ్ లో వాటర్ ట్రీట్ మెంట్ సక్రమంగా



జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. ప్లాంట్ (డబ్ల్యూటీపీ) ని పరిశీలించారు. పంప్ హౌజ్ కు విద్యుత్ సరఫరా సక్రమంగా వస్తుందా లేదా అని ప్రశ్నించారు. కలెక్టర్ వెంట డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎస్ ఈ జగన్ మోహన్, ఈఈ మేఘా రెడ్డి, ఏఈలు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు క్రిష్ణ కుమారి, మమత తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సన్మానం



**పరకాల, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 2023/2024 సంవత్సరంలో మండలంలోని 10 గ్రామాలలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా నిర్వహించి జిల్లాలో ఉత్తమ స్థాయిలో నిలిచిన లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి రిజ్వానా ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి నాగారం పంచాయతీ కార్యదర్శి రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం కోమల మరియు పోచారం పంచాయతీ కార్యదర్శి కవిత ఫీల్డ్ అసిస్టెంట్ మురళి కి ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఎంపీఓ భాస్కర్ ఏపీవో ఇందిర వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తనదైన శైలిలో పనిచేస్తూ ఉపాధి హామీ సిబ్బందికి పని కల్పిస్తూ మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన శుభ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ రజనీకాంత్ టెక్నికల్ అసిస్టెంట్ సుమలత 10 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు 10 గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ కార్పొరేటర్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ నగరంలోని బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఘర్ వాపస్ లో భాగంగా బీఆర్ఎస్ కార్పొరేటర్ , యూత్ నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై తొమ్మిదోవ డివిజన్ కార్పొరేటర్ సాయి వర్ధన్ తో పాటు కులసంఘాల పెద్ద మనుషులు, యూత్ భారీగా బిజెపిలో చేరడంతో ధన్ పాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో వికసిస్తుందని, భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా, విశ్వగురువు గా నిలబెట్టాలనే సంకల్పంతో బిజెపి పార్టీ పని చేస్తుందని,కాంగ్రెస్ కీ ఓటు వేస్తే సోనియా, సోనియా గాంధీ పిల్లలు బాగుపడతారని, బిఆర్ఎస్ కీ ఓటు వేస్తే కేసిఆర్ కుటుంబం బాగుపడుతుందని, బిజెపి కీ ఓటు వేస్తే మాత్రం భారతదేశ పిల్లలు అందరు బాగుపడతారని అన్నారు.ఘర్ వాపసి లో భాగంగా తిరిగి బిజెపి పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతం

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్




**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 296 పోలింగ్ స్టేషన్లు, 11 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల ను మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఎంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్లు 125 శాతం, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం వివిప్యాట్ లు మాత్రం 140 శాతం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిప్రకారం ప్రస్తుతం ఈ.వి.యం గోదాం లో నుండి 383 బ్యాలెట్ యూనిట్లు, 383 కంట్రోల్ యూనిట్లు 429 వివిప్యాట్ లను ఎంచుకొని పార్లమెంట్ ఎన్నికలకు ఎ.ఆర్.ఒ అయిన యం. నగేష్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఎంచుకున్న ఈవీఎంల జాబితా రాజకీయ పార్టీలకు అందజేసారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైనట్లు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్ నుండి సయ్యద్ జమీల్, కాంగ్రెస్ నుండి వేనాచారీ, టి.డి.పి కే. శంకర్, సి.పి యం నుండి యం. పరమేశ్వరా చారి, బి.జే.పి. నుండి డి. ప్రవీణ్, యం. ఐ .యం నుండి యం. ఎ రహీమ్, సి.పి. ఐ (యం. ఎల్,) డి. గణేష్ పాల్గొన్నారు.

# శ్రీరామ నవమికి ఇల్లంతకుంటలో భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేపట్టండి

- బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేలా సకల సౌకర్యాలు కల్పించండి
- శ్రీరామనవమి వేడుకలకు ఏ లోటు రాకుండా చర్యలు తీసుకోండి
- స్వామి వారి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూడండి.
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగే శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. ఇల్లందకుంటలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 15 నుంచి 27వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు మెచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇందులో ప్రధాన ఘట్టం శ్రీరామనవమి రోజున 17వ తేదీన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇల్లందకుంట శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించ నున్న బ్రహ్మోత్సవాలు, శ్రీరామనవమి వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై బుధవారం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కోఆర్డినేషన్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో శ్రీరామనవమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు.స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. చలువ పందిళ్ళు, క్యూ లైన్లు, బారికేడ్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, నల్లాలు, వాటర్ ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్య సిబ్బంది మందులను అందుబాటు లో ఉంచాలని సూచించారు. 108, 104 వాహనాలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యు భక్తులు ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడికక్కడ భక్తుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ ను సరఫరా చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కోనేరు వద్ద గజ ఈతగాలను మత్స్య శాఖాధికా రులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో భక్తులు ఇబ్బందులు పడకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు భక్తులకు అవసరమైన బస్సులను ఇల్లందకుంట వరకు నడిపించాలని సూచించారు. 17న సీతారాముల కళ్యాణం, 24న జరిగే పెద్ద రథం కార్యక్రమానికి భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీపీఓ రవీందర్, జిల్లా వైద్యాధికారి సుజాత, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ అంజన్ రావు, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, ఇల్లందకుంట ఆలయ ఈవో కే సుధాకర్, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ పలువురు అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు

- ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ధర్మపురి నియోజకవర్గంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు పొందకుండా,ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీ చెల్లించకుండా అక్రమ మార్గంలో నల్ల మట్టి,కంకర వంటి వాటిని తరలిస్తూ జేబులు నింపుకునే అక్రమార్కులకు లక్ష్మణ్ కుమార్ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు.సరైన అనుమతులు పొంది క్వారీ,కంకర,మట్టి వాటిని ప్రభుత్వ అనుమతులు పొందే తరలించాలని, లేనిపక్షంలో ఆయా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.సరైన అనుమతులు లేని వాహనాలపై, ఆయా క్వారీలు,యజమానులపై చట్ట పరమైన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్రమ మట్టి డంపులపై అధికారుల దాడులు



**వెల్గటూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
మండలంలోని కప్పట్రావ్ పేట గ్రామంలో నిలువ ఉంచిన అక్రమ మట్టి డంపులపై అధికారులు దాడులు చేశారు. కప్పట్రావ్ పేట గ్రామ శివారులోఅనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం రెవెన్యూ,పోలీసు అధికారులు సోదాలు జరిపారు.అక్రమ మట్టి డంపులను,తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నారు.మంగళవారం రాత్రి డంపులను నిల్వ ఉంచిన స్థలంలో తనిఖీలు చేసి 11 టిప్పర్లను,ఒక జెసిబి వాహనాలను సీజ్ చేశారు.అధికారుల రాకతో వాహన డ్రైవర్లు వాహనాలను అక్కడే వదిలి పారిపోయారు.అనుమతులు ఏవైనా ఉంటే సంబంధిత శాఖ అధికారులకు చూపించాలని,లేని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## దోమకాటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




జగిత్యాల, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)
దోమకాటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్టేట్ టీం ఆఫీసర్ వెంకటేష్ డిప్యూటీ డైరెక్టర్ నాగయ్య అడిషనల్ డైరెక్టర్, సైదులు స్టేట్ కన్సల్టెంట్ లు సూచించారు. బుధవారం ఐఎంఏ హాల్లో కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు రీ ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించారు. దీనిలో భాగంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. దోమ సాధారణంగా ఎక్కడపడితే అక్కడ కనిపించే కీటకం అని. అది మనుషుల రక్తం తాగి బతుకుతుంది, అయితే అలా అది రక్తం పీల్చేప్పుడు మన శరీరంలోకి కొన్ని క్రిములను కూడా విడుదల చేస్తుందన్నారు. ఆ క్రిముల వల్ల ఎన్నోవ్యాధులు వస్తాయని. అందులో కొన్ని మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు వ్యాధి, బోధవ్యాధి ఫైలేరియా వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున వాటి నివారణపై రాష్ట్ర పరిశీలకులు పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. మలేరియా తర్వాత అధికంగా బాధపెట్టే వ్యాధులు ఫైలేరియా, డెంగీ అని అన్నారు. జిల్లాలో మలేరియా, డెంగీ రాకుండా ఉండడానికి, దోమలు పెరగకుండా, నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ మధ్యకాలంలో వస్తున్న వ్యాధుల్లో చాలామటుకు దోమకాటుకు సంబంధించినవే. దోమ అంత ప్రమాదకరమైంది. దోమల ద్వారా సోకే వ్యాధుల పట్ల పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎ శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సమియోద్దిన్, డాక్టర్ జైపాల్ రెడ్డి, ఏ ఎం ఓ సత్యనారాయణ సబ్ యూనిట్ ఆఫీసర్స్ శ్రీధర్, మీర్జా విలాయత్ బేగ్ వైద్యాధికారులు సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## జమ్మికుంటలో విస్తృతంగా వాహన తనిఖీలు



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
లోక్‌సభ ఎన్నికల వేళ పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ బిల్డింగ్ సమీపంలో వెహికల్ చెకింగ్ లో భాగంగా బుధవారం పట్టణ సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని సూచించారు. ఒకవేళ తీసుకెళ్తే అందుకు సంబంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. రూ.50 వేలకు మించి నగదు ఉండి పత్రాలు సమర్పించనిచో నగదును సీజ్ చేసి కలెక్టరేట్ ట్రెజరీకి పంపిస్తామని వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న క్రమంలో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో వోడితల ప్రణవ్ సుడిగాలి పర్యటన



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు వోడితల ప్రణవ్ బుధవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నియోజకవర్గంలోని హుజరాబాద్, జమ్మికుంట, వీణవంక మండలాలలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రణవ్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆప్యాయతతో పలకరిస్తూ వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా భావిస్తూ వారి ఇంట్లో జరిగే శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆయన రాక కోసం ఎదురుచూస్తూ ఘన స్వాగతం పలికారు. యువనేత రాకను ఆస్వాదించిన అభిమానులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్ కసుభోజుల వెంకన్న అన్నం ప్రవీణ్ చింతల శ్యాంసుందర్ రెడ్డి మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ పాతకాల అనిల్ మిడిదొడ్డి రాజు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఈవీఎం, వివి ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




**జగిత్యాల, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
ఈవిఎం, వివిప్యాట్ ల మొదటి ర్యాండ మైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వివి ప్యాట్ ల మొదటి ర్యాడమైజేషన్ నిర్వహించారు. రానున్న లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎలక్ట్రానిక్ యంత్రాలు, వివిప్యాట్ లను జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలకు కేటాయించినట్లు తెలిపారు. కోరుట్ల నియోజక వర్గానికి 327 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, జగిత్యాలకు 317, ధర్మపురి కి 336 యూనిట్లను కేటాయించామని, అదేవిధంగా కోరుట్ల కి 366 వివి ప్యాట్ లను, జగిత్యాలకు 355, ధర్మపురికి 376 కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలో ఆయా నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం పూర్తి వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతులను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, సంబంధిత తహశీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**జగిత్యాల, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
పోక్సో ఆక్ట్, గంజాయి వల్ల కలిగే నష్టాలు, సామాజిక అంశాల పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ అన్నారు.పోక్సో ఆక్ట్, వివిధ చట్టాలు, గంజాయి వలన కలిగే దుష్పరిణామాల గురించి, సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే విధంగా పోలీస్ కళాబృందం పని చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ సూచించారు. జిల్లా న్యాయస్థానంలో పోలీస్ కళాబృందం సభ్యులు జిల్లా జడ్జి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా జడ్జి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో ఉన్న చట్టాల గురించి ప్రజలకు అవగాహన పరచాలని అదే విధంగా పోలీస్ చట్టాలు, పోక్సో ఆక్ట్, గంజాయి సేవించడం వల్ల జరిగే అనర్ధాల గురించి ప్రజలకు వివరించే విధంగా చూడాలని కళ బృందం సభ్యులకు సూచించారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పోస్టర్ విడుదల



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర పోస్టర్ ను బుధవారం విడుదల చేసిన మాల మహానాడు నాయకులు. హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కదారి శంకర్ నాయకత్వంలో హుజురాబాద్ లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల రెండవ తారీకు నుండి ఏప్రిల్ 8 వరకు తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర జరుగుతుందని రాజ్యాంగ పరిరక్షణ కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశ ప్రజల కొరకు అత్యున్నతమైనటువంటి రాజ్యాంగాన్ని రాశారని అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు.ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునే హక్కు అట్టడుగు వర్గాలైన మన పైన ఉన్నదని ఈ యాత్ర విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు సూచించారు.యాత్రలో మాల మహానాడు నాయకులు బడుగు బలహీన వర్గాల నాయకులు సొల్లు బాబు నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకు మాల మహానాడు రాష్ట్ర నాయకులు సొల్లు బాబు అలాగే రాష్ట్ర కార్యదర్శి గూడ కనకయ్య దామర సత్యం రాష్ట్ర నాయకులు తొగరు స్వామి సొల్లు దశరథం జూపాక శ్రీనివాస్ నీరటి శ్రీనివాస్ జూపాక నరసింహం ముక్క రఘుపతి కాయిత రాములు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ప్రకాష్‌కు ఎమ్మెల్యే గంగుల పరామర్శ



**కరీంనగర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
నమస్తే తెలంగాణ బ్యూరో చీఫ్ కడపత్రి ప్రకాష్ తల్లి సావిత్రి 90 ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. నేడు బుధవారం సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం. చీర్లవంచ నాయిని వానిపల్లి గ్రామంలో ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, నగర అధ్యక్షులు చల్ల హరీష్ శంకర్ వైస్ ఎంపీపీ బుక్య తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ గెలిస్తే జోడెద్దుల అభివృద్ధి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తే కరీంనగర్ అభివృద్ధి జోడెద్దుల పరిగెడుతుందని మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. నేడు బుధవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో భాగంగా కిసాన్ నగర్ 3,25వ డివిజన్ లో మార్నింగ్ వాకార్స్ డివిజన్ ప్రముఖులతో అభ్యర్థి వినోద్ కుమార్,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కిసాన్ నగర్ అభివృద్ధిలో వెనుకబడిందని ఈ ప్రాంతం లో ఎక్కువగా బడుగు బలహీన వర్గాలు మరియు వెనుకబడిన కులాలు నివసించే వారాని గత పాలకులు వారి సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా, రోడ్ల మీద మురికి కాలువలు,దుమ్ము దూళి దర్శనం ఇచ్చేవని వెల్లడించారు.తాగునీటికి కటకట ఉండేదని అన్నారు.కరీంనగర్ ను స్మార్ట్ సిటీ జాబితాలో చేరిస్తేనే అభివృద్ధి జరుగుతుందని గ్రహించి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకత తన తో పాటు అప్పటి ఎంపీ వినోద్ కుమార్ మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అంతా ఢిల్లీకి వెళ్లి అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు ని కలిసి కరీంనగర్ సిటీని స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశామని వెల్లడించారు. తమ విజ్ఞప్తితో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కరీంనగర్ ను ముఖ్యమంత్రి కెసిఆర్ అర్హత లేకున్నా స్మార్ట్ సిటీ జాబితాలో చేర్పించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక స్మార్ట్ సిటీ నిదులతో పాటు ముఖ్యమంత్రి హామీ నిధులు 360 కోట్లతో కరీంనగర్ నగరాన్ని అద్దంలా తీర్చిదిద్దామని. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులను కూడా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని వెల్లడించారు.కరీంనగర్ ప్రజల జీవన ప్రమాణాలు పెంచమని అన్నారు.కరీంనగర్ రాష్ట్రంలో రెండో నగరంగా మారిపోయిందని అన్నారు.కరీంనగర్ కు ఇప్పటికే తాను ఎమ్మెల్యేగా ఉన్నానని ఎంపీగా వినోద్ కుమార్ గెలిస్తే. రాష్ట్ర నిధులతో.కేంద్ర నిధులు వస్తాయని . కరీంనగర్ అభివృద్ధి జోడెద్దుల పరిగెడుతుందని ఆశాభవంవ్యక్తం చేశారు. కాళేశ్వరం జలాలతో తాగు,సాగునీటికి డోకా లేదనిఅన్నారు.

## పర్పుల్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం మీ సొంతం




పర్పుల్ కలర్ మీకు ఇష్టమైతే మీ ప్లేట్‌లోనూ అది ఉండేలా చూసుకునే సమయం వచ్చేసింది. సహజంగా పర్పుల్ రంగులో ఉండే పండ్లు, కూరగాయల్లో చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పర్పుల్ వర్ణంలో ఉండే ఆహార పదార్థాల్లో మొక్కల ఆధారిత యాంటీఆక్సిడెంట్స్ పాలీపెనాల్స్ అధికంగా ఉంటాయని జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ మెటబాలిజంలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. పాలీపెనాల్స్ చర్మ క్యాన్సర్ ముప్పును తగ్గించడమే కాకుండా చర్మం కాంతులీనేలా చేస్తాయి. ఇక ద్రాక్ష, కిస్‌మిస్‌లు అధికంగా తీసుకోవడం ద్వారా చర్మాన్ని అల్ట్రావయలెట్ రేడియేషన్‌కు గురికాకుండా నిలువరిస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఇక బీట్రూట్ జ్యూస్ తరచూ తీసుకోవడం ద్వారా ఇన్‌ఫ్లమేషన్ తగ్గడంతో పాటు శరీరంలో రక్త సరఫరా మెరుగవుతుందని ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వెబ్ఎండీ తెలిపింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడటంలో బీట్రూట్ కీలకంగా పనిచేస్తుందని జర్నల్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి క్యాన్సర్ సహా చర్మ వ్యాధులకు దారితీస్తుంది. ఇంకా చర్మ సంరక్షణకు, నునుపైన చర్మం కోసం ప్యాషన్ ఫ్రూట్, పర్పుల్ క్యాబేజ్, వంకాయలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పరిశోధకలు సూచిస్తున్నారు.

# మొటిమలు మాయం!

ముఖంపై వచ్చే మొటిమలు చూసి ఆడపిల్లలు కంగారుపడుతుంటారు. పింపుల్స్‌ను అరికట్టడానికి రకరకాల క్రీములు వాడుతుంటారు. కానీ, మొటిమలు రావడానికి గల కారణాలు తెలుసుకొని, వాటిని నివారించగలిగితే ఈ సమస్యను అరికట్టవచ్చు.

- జిడ్డు చర్మం ఉన్నవారికి మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజులో నాలుగైదుసార్లు - చల్లటి నీటితో ముఖం శుభ్రం చేసుకుంటూ ఉండాలి. ఉదయం, సాయంత్రం రోజ్‌వాటర్‌తో ముఖం కడుక్కుంటే మొటిమల తీవ్రత తగ్గుతుంది.
- నూనె వంటకాలు మొటిమలకు కారణం అవుతాయి. రెగ్యులర్ డైట్‌లో నూనె శాతం తగ్గించాలి. సమతుల ఆహారం తీసుకోవాలి. నీళ్లు సమృద్ధిగా తాగాలి.
- డిప్రెషన్‌లో ఉన్నవారికి సైతం మొటిమలు వచ్చేఅవకాశం ఉందని పలు పరిశోధనలు చెబుతున్నాయి. కాబట్టి, మానసికంగా సంతోషంగా ఉండాలి.
- ఆహారం విషయంలో సమయపాలన పాటించకపోవడం వల్ల కాలేయంలో ఉత్పత్తి అయ్యే యాసిడ్లు మొటిమలకు దారి తీస్తాయని నిపుణులు
- చెబుతున్నారు. సమయానికి ఆహారం తీసుకోవడం అవసరం.
- కొందరు మొటిమలను గిచ్చేస్తుంటారు. దీనివల్ల ఇన్ఫెక్షన్ పెరగడమే కాకుండా ఆ ప్రాంతంలో చర్మంపై గుల్లలు ఏర్పడతాయి.





## అవని

### ఈ ఆహారపదార్థాలతో అజీర్తి, మలబద్ధకం, కడుపు ఉబ్బరానికి చెక్



ఆధునిక జీవనశైలితో మనలో చాలా మంది మలబద్ధకం, అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. అయితే ప్రేవుల ఆరోగ్యం పదిలంగా కాపాడుకుంటే ఈ సమస్యలను అధిగమించవచ్చు. దైనందిన జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లతో ప్రేవుల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు డైటీషియన్ మన్‌ప్రీత్ కల్రా సులభమైన మార్గాలను సూచిస్తున్నారు. రాత్రివేళ నాలుగైదు కిస్‌మిస్‌లను నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటిని తీసుకుంటే అందులో ఉండే ఫైబర్, సహజమైన చక్కెరలు జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తాయని ప్రేవుల కదలికలను ప్రేరేపిస్తాయని చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ నిర్ణీత సమయంలో భోజనం ముగించేలా చూసుకోవాలి. ప్రతి రోజూ ఒకే సమయంలో బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ తీసుకోవడం ద్వారా ప్రేవుల ఆరోగ్యం మెరుగవుతుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడంతో పాటు ఫైబర్ తగినంతగా అందేలా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో గ్లాస్‌లో ఒక టీస్పూన్ చియా సీడ్స్‌తో కూడిన వాటర్‌ను తీసుకోవడం మేలు. చియా గింజల్లో అధిక ఫైబర్‌తో పాటు శరీరానికి అవసరమైన పోషకాలు ప్రేవుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇంకా అవిసె గింజలు, పండ్లు, కూరగాయలు, తగినంత నీరు, ప్రొ బయాటిక్ ఫుడ్స్, రాత్రి వేళ నెయ్యి, పాలుతో పాటు పడుకునే ముందు అంజీరా పండ్లు తీసుకుంటే ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం నివారించవచ్చు.



## పొగ.. వదల్లేకపోతున్నారు!



'మధ్యలో వచ్చింది మధ్యలోనే పోతుంది' అని పెద్దల మాట. అలా మధ్యలో వచ్చేది దురలవాటైతే.. వీలైనంత త్వరగా పోవడం మంచిది. కానీ, ఈ తరం మగువలు మధ్యలో వచ్చిన కొన్ని అలవాట్లను అంత త్వరగా వదల్లేకపోతున్నారట. ముఖ్యంగా వ్యసనాల్లో పడితే.. పీకల్లోతు దాకా మునిగిపోతున్నారట. ఆ దురలవాట్ల బారినుంచి పురుషులు బయట పడినంత సులువుగా అతివలు తప్పించుకోలేక పోతున్నారని తాజా పరిశో ధన ఒకటి వెల్లడించింది. మోడ్రన్ కల్చర్‌లో పురుషులతో సమానంగా పొగ తాగుతున్న మహిళలు ధూమపానాన్ని మానేయడానికి డక్కామొక్కీలు పడుతున్నారని కెంటకీ యూనివర్సిటీ (యూఎస్) అధ్యయనంలో తేలింది. మగవాళ్లతో పోలిస్తే స్మోకింగ్ మానేయడం వాళ్లకు కష్టంగా ఉందని ఆ అధ్యయన సారాంశం. నికోటిన్‌కు అడిక్ట్ కావడానికి మహిళల్లోని సెక్స్ హార్మోన్ ఈస్ట్రోజన్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడైంది. ఏదైనా కావాల నుకునే ఆశను వ్యక్తీకరించే మెదడులోని ఒల్ఫాక్టోమెడిన్ ప్రొటీన్ కూడా ఈ వ్యసనానికి కారణమని అధ్యయనంలో తేలింది. కాబట్టి, ఆధునిక మగువలూ.. కొత్త పోకడలకు పోయే ముందు కీడెంచి మేలెంచడం మంచిది!!

## గంజినీటిలో వీటిని కలిపి జుట్టుకి రాస్తే
# జుట్టు పొడుగ్గా పెరుగుతుంది



**చాలామంది వివిధ రకాల జుట్టు ట్రీట్‌మెంట్ వాడతారు. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహజ మార్గాలున్నాయి. వీటిలో గంజినీరు ఒకటి. చాలా రోజుల నుండి జుట్టుకోసం ఉపయోగించే సహజ నివారణలలో ఇది ఒకటి. దీని జుట్టుకి పట్టించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. దీని గురించి తెలుసుకోండి.**

**గంజినీటిలో...** గంజినీటిలో ఇనోసిటాల్ ఉంటుంది. ఇది జుట్టుని బలంగా చేస్తుంది. అందుకోసం, బలమైన జుట్టుకి గంజినీరు మంచిది. ఇది జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తుంది. ఇది జుట్టు కుదుళ్ళని బలంగా చేసి పెరిగేలా చేస్తుంది.

**చుండ్రు...** ఈ గంజినీరు వాడితే చుండ్రు కూడా తగ్గుతుంది. ఇది వివిధ పదార్థాలతో కలపొచ్చు. వెంట్రుకలు నెరసిపోవడాన్ని తగ్గించేందుకు గంజినీరు కూడా మంచిది.

**మృదువుగా...** జుట్టుని మెరిసేలా, మృదువుగా చేసేందుకు గంజినీరు చాలా మంచిది. ఇది మంచి కండిషనింగ్ లక్షణాలు కలిగి ఉంది. ఇది జుట్టుని మెరిసేలా, మృదువుగా కూడా చేస్తుంది. పొడి జుట్టు ఉన్నవారుగంజి నీటిని రోజూ తలపై అప్లై చేయడం వల్ల బెనిఫిట్స్ అందుతాయి. జుట్టు కూడా స్ట్రాంగ్‌గా మారుతుంది. పొడి జుట్టుకి సహజమైన షైన్, మృదుత్వాన్ని అందిస్తుంది. గంజినీటిని వాడడం మంచిది.




**అలోవెరా...** గంజినీరు జుట్టుకి అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. దీన్ని మెంతికూర, అలవెరా కలపాలి. గంజినీరు పులిస్తే మరీ మంచిది. వీటన్నింటిని చక్కగా కలిపి జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల స్ప్లిట్ ఎండ్స్ తగ్గించడానికి మంచిది.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



## మార్కెట్

### ఆపిల్ యూజర్లు బీ అలర్ట్.. హ్యాకింగ్ ముప్పు ఉందని కేంద్రం హెచ్చరికలు..!



ఆపిల్ ఉత్పత్తులు వాడే వినియోగదారులకు కేంద్రం సెక్యూరిటీ అలర్ట్ జారీ చేసింది. ఐ-ఫోన్, మ్యాక్స్ బుక్, ఐపాడ్స్, విజన్ ప్రో హెడ్ సెట్లకు 'హై-రిస్క్' ముప్పు ఉందని హెచ్చరించింది. వీటిల్లో 'రిమోట్ కోడ్ ఎగ్జిక్యూషన్' లో క్లిష్టమైన సెక్యూరిటీ లోపం ఉన్నట్లు గుర్తించామని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా (సెర్ట్-ఇన్)' తెలిపింది. హ్యాకర్లు ఈ లోపాన్ని ఉపయోగిం చుకుని ఏకపక్షంగా కోడ్ ఎగ్జిక్యూట్ చేసి.. యూజర్ల వద్ద ఉన్న ఆపిల్ ఉత్పత్తులను రిమోట్‌గా ఆపరేట్ చేసే ప్రమాదం ఉందని సెర్ట్-ఇన్ హెచ్చ రించింది. కనుక ఆపిల్ ఉత్పత్తుల యూజర్లు తమ వద్ద ఉన్న డివైజ్‌లను లేటెస్ట్ సెక్యూరిటీ వర్షన్‌తో అప్ డేట్ చేసుకోవాలని పేర్కొంది. ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్ 17.4.1, 16.7.7 కంటే ముందు వర్షన్లు, సఫారీ 17.4.1, మ్యాక్స్ ఓఎస్ వెంట్యూరా 13.6.6, మ్యాక్‌ఓఎస్ సొనోమా 14.4.1, ఆపిల్ విజన్ ఓఎస్ 1.1.1 కంటే ముందు వర్షన్లలో ఈ లోపాలు గుర్తించామని సెర్ట్-ఇన్ తెలిపింది. అలాగే 17.4.1 కంటే ముందు ఓఎస్ వాడే ఐఫోన్ ఎక్స్ ప్రెస్, ఐపాడ్ 12.9, 10.5, 11 అంగుళాల ఐపాడ్ ఎయిర్ ఐపాడ్ మినీ యూజర్లకు ఈ సెక్యూరిటీ ముప్పు పొంచి ఉందని సెర్ట్-ఇన్ జారీ చేసిన అలర్ట్ అడ్వైజరీలో తెలిపింది. 16.7.7 వర్షన్ కంటే ముందు ఓఎస్ వాడే ఐఫోన్8, ఐఫోన్ 8 ప్లస్, ఐఫోన్ ఎక్స్, ఐపాడ్ ఫిఫ్త్ జనరేషన్, ఐపాడ్ ప్రో 9.7 యూజర్లు కూడా హ్యాకర్ల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. యూజర్లు వెంటనే తమ డివైజ్ లు అప్ డేట్ చేసుకోవాలని సెర్ట్-ఇన్ సూచించింది. ఆపిల్ ఉత్పత్తుల యూజర్లు తమ సెక్యూరిటీ ఫీచర్లు అప్ డేట్ చేసుకునే వరకూ కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సెర్ట్-ఇన్ సూచించింది. పబ్లిక్ వై-ఫై నెట్ వర్క్‌ల అనుసంధానానికి దూరంగా ఉండాలని సూచించింది. మాల్వేర్ ల నుంచి రక్షణ కోసం ఆపిల్ యాప్ స్టోర్ నుంచి మాత్రమే యాప్స్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపింది. డేటా నష్టపోకుండా బ్యాకప్ చేసుకోవాలని, సెక్యూరిటీ కోసం 2ఎఫ్ఏ విధానాన్ని అమలు చేయాలని సూచించింది.

# హైదరాబాద్‌లో ఎపియోన్ పెయిన్ క్లినిక్, రీజనరేటివ్ థెరపీ సెంటర్

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ఎపియోన్ పెయిన్ క్లినిక్ మరియు రీజనరేటివ్ థెరపీ సెంటర్ అనేది మన హైదరాబాద్ లో మొట్టమొదటి మల్టీడిసిప్లినరీ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్. ప్రతి రోగికి ప్రత్యేకమైన మరియు అనుకూలమైన ప్రోటోకాల్‌ను ఉపయోగించి ప్లాస్మా థెరపీ చేయడం ఇక్కడి ప్రత్యేకత. దీని వ్యవస్థాపకులు డాక్టర్ ధారా, భారతదేశపు మొట్టమొదటి రీజనరేటివ్ థెరపీ కేంద్రం ఏర్పాటు చేసిన వారు. ఎఫ్‌డిఏ ఆమోదించిన యంత్రాలు మరియు అత్యాధునిక సౌకర్యాలతో రోగులకు అత్యుత్తమ వైద్య చికిత్స అందిస్తున్నారు. గుర్తింపు పొందిన ఎన్ఏబిహెచ్ పద్ధతులను అవలంబించడం వలన మెరుగైన ఖచ్చితత్వం సాధిస్తున్నారు. గరిష్ట ఫలితాలను అందించడం కోసం సోనోసైట్ ఫై ఎక్స్ మెషీన్‌ను ఇన్‌స్టాల్ చేసిన మొదటి కేంద్రం కూడా ఇపియోన్ మాత్రమే. ఇపియోన్ పెయిన్ సెంటర్ వ్యవస్థాపకుడు డాక్టర్ సుధీర్ దారా దక్షిణ భారతదేశంలో ఈ వినూత్న చికిత్సను కనుగొని అమలు చేసి ప్రజల నొప్పుల బాధలను దూరం చేసిన వ్యక్తి. దక్షిణ భారతదేశంలోని బెంగళూరు, చెన్నై నగరాల్లోనూ ఈ చికిత్సను ఆయన విస్తరించారు. ఇపియోన్ పెయిన్ సెంటర్ లో ప్లాస్మా రిజనరేటివ్ థెరపీ అందించి యాభై వేల క్లినికల్ ప్రక్రియలు విజయవంతంగా పూర్తి చేసినట్లు సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ సుధీర్ దారా తెలిపారు. చికిత్స పొందిన రోగులు వారి స్వంత కార్యకలాపాలను తేలికగా, ఎటువంటి బాధలు లేకుండా చేయగలు గుతున్నారని చెప్పారు. ఈ విజయం తమ మెడికల్ స్టాఫ్, నర్సులు మరియు మొత్తం టీమ్ యొక్క కృషికి, నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.. విభిన్న విశేషాలలో ఉన్న మెడికల్ సేవలు నిరంతరం అందిస్తూ, ఉత్తమ సేవలు అందించాము. పేషెంట్ల యొక్క నొప్పి నివారణకు అవసరమైన సేవల నిర్వహించడంలో తాము శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయంగా అవలంబిస్తున్న చికిత్సా విధానాలు పేషెంట్ల కు వారి నొప్పులను దూరం చేశాయని ఇపియోన్ సహ వ్యవస్థాపకులు డాక్టర్ మినల్ చంద్ర అన్నారు. పేషెంట్ల సేవలందించేందుకు మరింత ముందుకు పోవడం కోసం మేము అవసరమైన మరిన్ని మార్పులు చేయాలని సంకల్పించామని ఆమె చెప్పారు.




## ఐఐటీ బాంబే విద్యార్థుల్లో 36 శాతం మందికి దక్కని జాబ్ ఆఫర్లు



అంతర్జాతీయ ఆర్థిక మందగమనం ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ప్లేస్‌మెంట్స్‌పైనా ప్రభావం చూపుతోంది. ఐఐటీ బాంబే విద్యార్థుల్లో 36 శాతం మంది అభ్యర్థులకు ప్రస్తుత ప్లేస్‌మెంట్ సీజన్‌లో ఇప్పటివరకూ ఉద్యోగాలు లభించలేదని వెల్లడైంది. 2000 మంది నమోదిత విద్యార్థుల్లో 712 మందికి ఇప్పటికీ జాబ్ ఆఫర్లు రాలేదు. అంతర్జాతీయ ఆర్థిక మందగమనంతో గత ఏడాది తరహాలో క్యాంపస్‌కు కంపెనీలను ఆహ్వానించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని ఐఐటీ బాంబే ప్లేస్‌మెంట్ విభాగాధికారి తెలిపారని ఓ వార్తాకథనం తెలిపింది. విద్యాసంస్థ ముందుగా నిర్ణయించిన వేతన ప్యాకేజ్‌లను అంగీకరించేందుకు చాలా కంపెనీలు తటపటాయిస్తున్నాయని సమాచారం. ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనే ముందు పలు దశల్లో ఆయా కంపెనీలు సంప్రదింపులు జరుపుతున్నాయని అధికారులు తెలిపారు. ఐఐటీ బాంబే ప్లేస్‌మెంట్స్‌లో నమోదు చేసుకున్న సీఎస్ఈ విద్యార్థులు పూర్తిస్థాయిలో జాబ్ ఆఫర్లు పొందలేకపోవడం ఇదే తొలిసారి. ఐఐటీ బాంబేలో ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ పురోగతిలో ఉండగా ఈ ఏడాది మే వరకూ ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ ఏడాది 35.8 శాతం విద్యార్థులకు ఇప్పటివరకూ జాబ్ ఆఫర్స్ లభించలేదు. ఇది గత సెషన్ కంటే 2.8 శాతం అధికం కావడం గమనార్హం. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్న కంపెనీల్లో 380 కంపెనీలు దేశీ కంపెనీలు కాగా, గ్లోబల్ కంపెనీల సంఖ్య ఈసారి తక్కువగా ఉందని చెబుతున్నారు.

## మారుతి ఫ్రాంక్స్ టెక్నాలజీతో టయోటా అర్బన్ క్రూయిజర్ టైసోర్..
# రూ.7.73 లక్షల నుంచి షురూ..!

ప్రతి ఒక్కరూ ఎస్‌యూవీ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో టయోట కిర్లోస్కర్ మోటార్ న్యూ అర్బన్ క్రూయిజర్ టైసోర్ అనే ఎస్‌యూవీ కారును భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. మారుతి సుజుకి సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీ ఫ్రాంక్స్ డిజైన్ ఆధారంగా రూపుదిద్దుకున్న టయోటా న్యూ అర్బన్ క్రూయిజర్ టైసోర్ ధర రూ.7.73 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. న్యూ స్టైలింగ్ డిజైన్‌తో వస్తున్నది. గ్లోస్ బ్లాక్‌లో బోల్డర్ హానీకాంబ్ మెష్ గ్రిల్లె, న్యూ ట్విన్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్ విత్ టయోటా లోగో ఇన్ సెంటర్ ఫీచర్లు ఉంటాయి. టయోటా న్యూ అర్బన్ క్రూయిజర్ టైసోర్ బూట్ పై లైట్ బార్ కనెక్ట్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, రాక్డ్ రేర్ విండ్ స్క్రీన్ తో మరింత స్టయిలిష్‌గా ఉంటుంది. మారుతి సుజుకి ఫ్రాంక్స్‌లో మాదిరిగా టయోటా న్యూ అర్బన్ క్రూయిజర్ టైసోర్ కారులో ఇంటీరియర్‌గా 9-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ట్విన్ పాడ్ ఇన్ స్ట్రుమెంట్ కన్సోల్ విత్ ఎంఐడీ యూనిట్ ఇన్ సెంటర్ తో వస్తున్నది. న్యూ డ్యుయల్ టోన్ ట్రీట్మెంట్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కంపాటిబిలిటీ, 360-డిగ్రీ కెమెరా, హెడ్ అప్ డిస్ ప్లే, క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్ విత్ డీఆర్ఎల్స్, సిక్స్-స్పీకర్ సౌండ్ సిస్టమ్, పుష్ బటన్ స్టార్ట్/స్టాప్, సౌకర్యవంతంగా రేర్ ఏసీ వెంట్స్ ఉంటాయి.టయోటా న్యూ అర్బన్ క్రూయిజర్ టైసోర్ కారు 1.2 లీటర్ల నేచురల్లీ ఆస్పిరేటెడ్, 1.0 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్లతో వస్తున్నది. 1.2 లీటర్ల ఇంజిన్ గరిష్టంగా 89 బీహెచ్పీ విద్యుత్, 113 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. టర్బో చార్జిడ్ 1.0 లీటర్ల కారు ఇంజిన్ 99 బీహెచ్పీ విద్యుత్, 148 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్లతో వస్తుంది. నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కారు 5-స్పీడ్ ఏఎంటీ, 1.0 లీటర్ల టర్బో చార్జిడ్ పెట్రోల్ ఇంజిన్ 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్, సీఎన్జీ పవర్ ట్రైన్ ఇంజిన్ ఆప్షన్‌తో కూడిన కారు కూడా లభిస్తుంది. నిస్సాన్ మ్యాగ్నైట్, రెనాల్ట్ కైగర్, హ్యుండాయ్ వెన్యూ, టాటా నెక్సాన్, కియా సొనెట్, మారుతి ఫ్రాంక్స్ వంటి సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీ కార్లతో పోటీ పడుతుంది టయోటా న్యూ అర్బన్ క్రూయిజర్ టైసోర్. మారుతి సుజుకి ఫ్రాంక్స్ కారు ధరలు రూ.7.51 లక్షల నుంచి రూ.9.72 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతాయి.



# గట్టేపల్లి ఇసుక రీచ్ నిలిపివేయాలంటూ గ్రామస్తుల నిరసన

- అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు అంటూ గ్రామ ప్రజల ఆగ్రహం..
- క్వారీ ముందు టెంట్ వేసుకొని ఇసుక తరలించే ప్రసక్తే లేదం టున్న గ్రామస్తులు
- ఘటన స్థలానికి చేరుకున్న మైనింగ్ ఏడి, తహసిల్దార్, సీఐ, ఎస్ఐ పోలీసులు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
మండలంలోని గట్టేపల్లి మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు అంటూ గ్రామ ప్రజలు యువకులు అడ్డుకొని నిరసనకు దిగారు.ఈ మేరకు బుధవారం క్వారీ వద్దకు పెద్ద సం ఖ్యలో చేరుకున్న గ్రామస్తులు ఇసుక తరలింపు ను అడ్డుకొని తమ గ్రామం నుండి ఇసుకను త రలించవద్దని క్వారీ యజమానులు తక్షణమే త రలి వెళ్లిపోవాలని ఆందోళన చేపట్టారు.గతంలో పిలిచిన ఇసుక టెండర్లు రద్దు అయ్యాయని తిరి గి కొత్తగా ఇసుక టెండర్లు కు ఇంకా ప్రభుత్వం అ నుమతులు ఇవ్వలేదని చెన్నై ట్రిబునల్ కోర్టు అ నుమతులనురద్దుపరిచిందని ఏలాంటి అనుమ తులు ఇవ్వలేదని అన్నారు.ఘటన స్థలానికి మై నింగ్ ఏడి పి



శ్రీనివాస్,తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సిఐ సుబ్బారెడ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్ చేరుకొని గ్రామస్తులను శాంతింపజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏడి మైనింగ్ తో మాట్లాడు తూ వచ్చేది ఎండాకాలమని ఎట్టి పరిస్థితిలో ఇసుకను తరలించే ప్రసక్తే లేదని ఇసుక తరలిస్తే త్రాగు సాగునీరుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తాయని గట్టే పల్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలకు త్రాగు నీరు కు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని అలాగే గట్టే పల్లి, నీరుకుల్ల,కదంబపూర్, కరీంనగర్ జిల్లా వేగురుపల్లి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతా యని పశు వు లకు సైతం త్రాగునీరు లేకుండా పోతుందని ఎట్టి పరిస్తితిలో ఇసుకను



తరలించ నివ్వమని అన్నారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబం ధనల ప్రకారం అనుమ తులు ఉన్నాయని ఏడి మైనింగ్ రెవెన్యూ భూగర్భ తదితర శాఖల అను మతితో 19 అంశా లను చేర్చి అనుమతులు ఇ చ్చామని అంశాలకు వ్యతిరేకంగా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్ర మంలో ధన్నాయక్ దామోదర్ రావు,కోడి కనక య్య,ఎంపిటిసి శీలం శంకర్,నల్లవెల్లి రాజమౌళి ,నల్లవెల్లి శ్రీనివాస్, దాసరి సంతోష్, కొల్లూరి సం తోష్,బండ శంకర్,మానుపాటి సంతోష్, అయి లవేణి వీరస్వామి,ఈర్ల రమేష్,దేవేందర్,నల్లవె ల్లి మల్లయ్య,రుద్రారం శ్రీకాంత్,శీలం సందీప్, పు రం తిరుపతి ,పసుల రాజారాం గుర్రం శ్రీనివాస్ గౌడ్,భట్టోలతోపాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తు లు పలువురు పాల్గొన్నారు.

## నత్తనడకన రాంపూర్ బిటి రోడ్డు పనులు..

- పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు..
- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం..




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
రెబ్బెన మండలం రాంపూర్ గ్రామం బిటి రోడ్డు పనులు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా పనులు పూర్త చేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిటీ రోడ్డు పనులు ఇప్పటి వరకు కాంక్రీట్ దశలోనే ఉండిపోగ,క్యూరింగ్ కోసం సరిగ్గా నీళ్లు పోయడం లేదని,అదేవిధంగా రోలింగ్ అంతంత మాత్రమే చేయడంతో ప్రజలు నడవడానికి చాలా ఇబ్బందిపడుతున్నారని,ద్విచక్ర వాహనదారులు అయితే తమ వాహనాలతో అదుపుతప్పి కింద పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఆరోపించారు.అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు బీటీ రోడ్డును ఇష్టానుసారంగా వేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు నాణ్యతతో వేసేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యుడు చాపిడి శివ,మండల ఉపాధ్యక్షులు చల్లూరి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణుల రక్షణకు ప్రత్యేక చర్యలు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సర్కాపల్లి అడవుల్లో వన్యప్రాణులకు దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన సాసర్ పిట్లను బుధవారం రోజున జిల్లా అటవి శాఖ అధికారి నీరజ్ కుమార్ తెబ్రీయల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వణ్యప్రాణులకు నీటి ఎద్దడి తలెత్తకుండా అడవిలో సాసర్ పీట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు సిబ్బంది వీటిని నిత్యం పరిశీలిస్తూ ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అటవీ సంరక్షణను బాధ్యతగా తీసుకొని, అటవీశాఖ అధికారులకు సహకరించాలని కోరారు. అడవుల్లో నిప్పు అంటుకుంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎఫ్ ఆర్ వో అప్పలకొండ, ఎఫ్ ఎస్ ఓ లక్ష్మణ్, ఫారెస్ట్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

## మాదిగలను రాజకీయంగా భూస్థాపితం చేస్తున్న కాంగ్రెస్

- ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ సీట్లలో మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించక పోవడం దారుణమని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు బుధవారం మెడకు ఉరితాళ్లతో ఉరివేసుకొని రాస్తారోకో చేసి నిరసన తెలిపారు.ఈ సదర్భంగా ఎం ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ మాట్లాడుతు తాను ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడానికి మాదిగలే కారణమని అనేక సందర్భాలలో చెప్పిన రేవంత్ రెడ్డి తీరా ముఖ్యమంత్రి పీఠం ఎక్కాక తన పీఠాన్ని కాపాడుకోవడానికి మాలాలకు సరెండర్ అయి మాదిగలను రాజకీయంగా భూస్థాపితం చేస్తున్నాడని ఆరోపించారు.ఎస్సి వర్గీకరణను అడ్డుకుంటున్న మాలలకు చెందిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే మాటలు వింటు తెలంగాణలో 17పార్లమెంట్ స్థానాలలో ఒక్క సీటు కూడ మాదిగలకు కేటాయించికుండా మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ పలుకుబడి కోసం ఊసరవెల్లిలా పార్టీలు మారుస్తున్న వారికే నేడు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీట్లు కేటాయించిందని,అందులో పెద్దపల్లి పార్లమెంట్ సీటు వివేక్ కుమారుడు వంశీకి,వరంగల్ పార్లమెంట్ సీటు కడియం కూతురు కావ్య కు కేటాయించడం,అదేవిధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సీటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సోదరుడు మల్లు రవి కి కేటాయించి కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలనకు తెర లేపిందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకి కాంగ్రెస్ పార్టీ తక్షణమే 2పార్లమెంట్ సీట్లు కేటాయించాలి,లేని పక్షంలో మాదిగలందరు కాంగ్రెస్



పార్టీనీ వీడి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ వైపు నిలబడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేయాలని చూస్తే కేసిఆర్‌కి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.మాదిగలకు అన్యాయం చేస్తే ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటాలు చేసి మాదిగ జాతికి అండగ నిలబడుతామని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ ఇంఛార్జి చిప్పకుర్తి మల్లేష్ మాదిగ,మందమర్రి మండల ఇంఛార్జి జిడి సారాంగం మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంఛార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ, మండల అధ్యక్షులు కుషనపల్లి రాజలింగు మాదిగ,ఎల్కటూరి రాజేష్ మాదిగ,రామగిరి రాం మాదిగ,అసంపల్లి శివకుమార్ మాదిగ,గోగర్ల శేఖర్ మాదిగ,గాలిప్లలి సత్యనారాయణ మాదిగ,చిలుముల రాజుకుమార్ మాదిగ,మాడుగుల రాజుకుమార్ మాదిగ,జిల్లపల్లి కిరణ్ మాదిగ,కాంపల్లి కుమార్ మాదిగ,అసంపల్లి రమేష్ కుమార్ మాదిగ,పులిపాక శాందాస్ మాదిగ,కల్వల తిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ బడుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు

- ఎంపీడీవో దివ్యదర్శన్ రావు....



**సుల్తానాబాద్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
సర్కార్ బడుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లు ఏర్పాటు చేయనున్నట్టు ఎంపీడీవో దివ్య ద ర్శన్ రావు తెలిపారు.ఈ మేరకుమండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ బాధ్య తలను మహిళా కమిటీలకు అప్పగించాలని రా ష్ట్ర ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని అందుకోసం అ మ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేస్తు న్నారని అన్నారు.అలాగే విద్య, పాఠశాల నిర్వ హణ,గ్రామస్థాయి అభివృద్ధి, పాఠశాలల్లో స్వ యం సహాయక బృందాల భాగ స్వామ్యం, నా ణ్యమైన ఫలితాల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన, పర్య వేక్షణ వంటి బాధ్యతలను వారికి అప్పగించేం దుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొ న్నారు. ఈ కమిటీలో వివో అధ్యక్షురాలు చైర్మ న్గా,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్ గా, విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కమిటీ ఏర్పాటు అనంతరం బ్యాంక్ అకౌంట్ తీసి పాఠశాలకు అవసరాల నిమిత్తం డబ్బులు వాడడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో మం డల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎంపీ ఓ ఫయాజ్ అలీ, ఏపీఎం లు శ్రీనివా స్, గీత, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు, అన్ని పాఠశాలల హెచ్ఎం లు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మంథని, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
హైదరాబాద్ గాంధీభవన్లో ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం నాయకులు పెద్దపెల్లి జిల్లా బిసి ఫెడరేషన్ కులాల సమితి పార్లమెంట్ ఇన్చార్జి మంథనికి చెందిన గుడ్ల సమ్మయ్య బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సంచార జాతులు అన్ని కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపాలాన్నారు. ఈ సందర్భంగా సంచార జాతుల సంఘం నాయకులు గుడ్ల సమ్మయ్య మాట్లాడుతూ 37 కులాల సంచార జాతులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం తరఫున బిసి ఫెడరేషన్ కులాల సమితి తరఫున బిసి ఫెడరేషన్ మంథని నియోజకవర్గ కన్వీనర్ కావేటి సమ్మయ్య వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కావేటి సమ్మయ్య మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేషన్లన్నింటికీ చైర్మన్లు నియమించి పాలకమండలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు వీరితోపాటు సంచార జాతుల సంఘం నాయకులు ఒంటెద్దు నరేందర్ చీపురుశెట్టి శ్రీనివాస్ గంట్ల కృష్ణ సదానందం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటాం



**సిర్పూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్ తెలిపారు. కొమరం భీం జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్ ఆదేశాల మేరకు కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం కాగజ్నగర్ సర్దార్ బస్తి లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 53 మోటార్ సైకిల్లు, 13 ఆటో లను సీజ్ చేసి, సరైన పత్రాలు లేని వాహనాలకు ఫైన్లు విధించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కరుణాకర్ గారు మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిఎస్పి తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇల్లు అద్దెకొరకు మీ దగ్గరకు వస్తే వారి పూర్తి వివరాలు అడిగి వారి వద్ద నుండి ఆధార్ కార్డ్ తీసుకోవాలి ఏమైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతుందని, ప్రజలకు మరింత రక్షణ కల్పించెందికు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ తుత్తురు శంకరయ్య, ఎస్సైలు అంజయ్య మహేందర్ ఓబులమ్మ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎసీఎస్ చిన్నకల్వల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
పిఎసిఎస్ చిన్నకల్వల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ కుమార్, సీఈవో రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ మండ లం చిన్నకల్వల గ్రామంలోని ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం చిన్నకల్వల పరిధిలోని రె బ్బదేవ్పల్లి,చిన్నబొంకూర్,మియాపూర్,పెరక ప ల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొను గో లు కేంద్రాలను అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ కుమా ర్,సీఈవో రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా రైతు లు దళారులను నమ్మి మోస పోవద్ద ని సూచించారు.



ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు, సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికారం కోసమే పోరాటం

- మహనీయుల స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నం
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
బహుజనుల రాజ్యాధికారం కోసమే మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు దొడ్డి కొమురయ్య భూస్వామ్య పెత్తందారి వ్యవస్థపై పోరాటం చేశారని, మహనీయులు చాకలి ఐలమ్మ, జ్యోతిబావుపూలే, దొడ్డి కొమురయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నా వారి చరిత్రను తెలుసుకోకపోవడం బాధాకరమన్నారు. మహనీయుల స్ఫూర్తిని రిజర్వేషన్‌లతో ఎదిగిన నాయకులు తెలుసుకోలేక పోవడం మూలంగానే ఇంకా బానిసలు ఉంటున్నామని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీసీలు, ఎస్సీలకు రాజ్యాధికారం రాదనేది గత ఎన్నికల్లోనే నిరూపణ అయిందన్నారు. అంబేద్కర్ అందించిన రిజర్వేషన్‌లను అనుభవిస్తూ వారి స్ఫూర్తిని అర్థం చేసుకోకపోవడం మూలంగానే మూడు ఓట్లు ఉన్నోళ్లు యాభై ఏండ్లుగా పరిపాలన చేస్తున్నారని ఆయన అన్నారు. ఏప్రిల్ మాసమంతా మహనీయుల మాసమని ఈ క్రమంలో మహనీయుల స్ఫూర్తితో నియోజకవర్గంలో బలహీనవర్గాలకు రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# రాజకీయ ముఖ్య పార్టీ నేతలతో ఆర్డీవో సమావేశం

**మంథని, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)**
మంథని నియోజకవర్గ స్థాయి రాజకీయ ముఖ్య పార్టీ నేతలతో బుధవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మంథని ఆర్డీవో హనుమా నాయక్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఇండియా ద్వారా లోక్ సభ ఎన్నికలు, 2024 షెడ్యూల్ జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తేది 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి, 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటరి నియోజకవర్గము కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. రాష్ట్రం అంతట తేది. 13.05.2024 నాడు లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తదుపరి తేది. 04.06.2024 నాడు కౌంటింగ్ నిర్వహించబడుతుందని వారు అన్నారు.లోక్ సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడానికి, మంథని నియోజకవర్గం లో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, (3) ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లను, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా (3) స్టాటిక్ సర్వేలన్స్ టీం లను, వీడియో వీవింగ్ టీం, వీడియో సర్వేలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఆఫీసర్ ను మరియు పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై (37) సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని




తెలిపారు. ఈ సందర్భంగా అన్ని టీంలు వారి వారి విధులను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవాలని, కనీసం (2) రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా సువిధా పోర్టల్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అధిగమించినట్లు తమ దృష్టికి వస్తే, సి-విజిల్ ఆప్ ద్వారా ఆన్లైన్ లో కాల్ సెంటర్ నెంబర్ 1950 కి ఫోన్ ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు. పిర్యాదు అందిన వెంటనే సదరు ఎఫ్.ఎస్.టి సిబ్బంది తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, ప్రతీ తహసిల్దారు తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ లను తనిఖీ చేస్తున్నారని మరియు ప్రతీ బి.ఎల్.ఓ. ద్వారా అర్హులైన 85ం వయసు గల ఓటర్లకు, పి.డబ్లు.డి. ఓటర్లకు ఫారం 12డి లను నిభందనల మేరకు అందజేయడం జరిగిందని అర్హులైన ఓటర్ల నుండి తహసిల్దార్లు ఫారం %--% 12డి లను తీసుకుంటున్నట్లు తెలిపారు. 08.02.2024 నాటికి తుది ఓటర్ల జాబితా క్రమము మంథని నియోజకవర్గములో మొత్తం ఓటర్లు (2,39,108) ఉండగా, ఇందులో మహిళలు :1,21,820, పురుషులు :1,17,271, ట్రాన్స్ జెండర్ : 17 మంది ఓటర్లు గా నమోదు అయినట్లు గా తెలిపారు. అంతేకాకుండా, జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నియోజక వర్గములోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకై ఎలక్షన్ కమీషన్ ద్వారా సూచించబడిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉండే విధంగా, ప్రతీ తహసిల్దారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మంథని నియోజకవర్గం లోని అన్నిపోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను ఒక్కొక్క బూత్ కు ఒక ఏజెంట్ ను పార్టీ నుండి నియమించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, సి.పి.ఐ, సి.పి.ఐ.ఎం నాయకులు మరియు (10) మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

నినాదం

గురువారం | తెలంగాణ
4-4- 2024
www.ninadam.co.in

# పాఠశాలలు పున :ప్రారంభం నాటికి కొత్తదనం కనిపించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 నినాదం న్యూస్ :** మన స్కూల్, మన పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను పాఠశాలలు పున:ప్రారంభం నాటికి పూర్తి చేసి కొత్తదనం కనిపించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, ఏకరూప దుస్తులు (యూనిఫామ్స్) కుట్టుట, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, విద్యుత్ సౌకర్యం తదితర అంశాలపై యంపిడిఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపియంలు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం మండలస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, మండల ప్రత్యేక అధికారులు, యంపిడిఓలు, యంపిఓలు, ఇంజనీరింగ్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపియంలు, మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పాఠశాలల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనపై సమావేశం నిర్వహించాలని తెలిపారు. ప్రతి పాఠశాలను పరిశీలించి చేపట్టాల్సిన పనులకు అంచనా ప్రతిపాదనలు తయారు చేసి వారంలో నివేదికలు అందచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, మరమ్మత్తులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలాలను సుందరంగా, ఆహ్లాదకరంగా తయారు చేయాలని తెలిపారు. గ్రామంలోని మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫామ్స్) కుట్టించాలని అన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసి ఆహ్లాదకరంగా తయారు చేయాలని తెలిపారు. పాఠశాలలో మురుగునీరు నిలిచే ప్రాంతా లను గుర్తించి మురుగునీరు నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 450 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 149 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మిగిలిన 301 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు పనులు చేపట్టాలని తెలిపారు. చేపట్టనున్న పనులకు మూడు దశల్లో ఫొటోలు తీయాలని అవి పనులు ప్రారంభం సమయంలో, పనులు జరుగుతున్న సమయంలోను, పూర్తి అయిన పనుల యొక్క ఫొటోలతో డాక్యూమెంట్ తయారు చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఇద్దరి పేరున సంయుక్తంగా బ్యాంకు ఖాతా ప్రారంభించాలని నిధులు అట్టి బ్యాంక్ ఖాతాలో జమచేయనున్నట్లు తెలిపారు. ఖర్చు చేస్తున్న ప్రతి పైసాకు తప్పక రిజిస్టర్ లో వ్రాయాలని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదించిన అంచనాల ప్రకారం తక్షణమే పనులు చేపట్టేందుకు 25 శాతం నిధులు ముందస్తు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులుకు మెరుగైన, నాణ్యమైన బోధన చేసేందుకు చేపట్టిన ఈ మౌలిక సదుపాయాల కల్పన పనులు ఒక బృహత్తర కార్యక్రమమని, ఇన్నోవేషన్ ఆలోచనతో ప్రతి మండలంలో రెండు ఆదర్శ పాఠశాలలను తయారు చేయాలని తెలిపారు. సమస్యలు వల్ల విద్యార్థులుఇబ్బందులు పడుతున్నారని, అలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 13వ తేదీ నుండి పనులు ప్రారంభం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పర్యవేక్షణ భాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాలు చాలా ప్రధానమైన పాత్ర ఉందన్నారు. ప్రతి తరగతి గదిలో లైట్లు, ఫ్యాన్లు ఉండాలని తెలిపారు. పనులు పర్యవేక్షణ బాధ్యతలు పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ శాఖకు 7 మండలాలు, గిరిజన ఇంజినీరింగ్ సంక్షేమ శాఖకు 1, అదేవిధంగా టీఎస్ఈడబ్ల్యూఐడిసి శాఖకు 3 చొప్పున కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్, డిపిఓ నారాయణరావు, సెక్టోరల్ అధికారి కిషన్ రావుతో పాటు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, జల మహిళా సమాక్య అధ్యక్ష కార్యదర్శులు బండారి మంజుల, స్వరూప, పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలి : ఎమ్మెల్యే రేవూరి



**పరకాల ఏప్రిల్ 3 (నినాదం న్యూస్) :** వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా కొత్త పాత కార్యకర్తలు భేదాభిప్రాయాలు లేకుండా సమిష్టిగా పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బుదవారం హన్మ కొండ భవాని నగర్‌లోని వారి గృహంలో పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం గ్రామ, వార్డు, డివిజన్, పట్టణ, మండల స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయుటకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దిశా నిర్దేశనం చేసారు మారిన రాజకీయ సమీకరణాలు నేపథ్యం లో ఏ ఐ సి సి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని కడియం కావ్యను ప్రకటిస్తూ నిర్ణయం తీసున్నందున పార్టీ నిర్ణయానికి కట్టుబడి ప్రతీ కార్యకర్త వ్యక్తిగత అభిప్రాయాలను పక్కకు పెత్తి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం సమష్టిగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యం గా బీ ఆర్ ఎస్ ను బొందపెట్టాలి బీజేపీ ని ఎదుగానివ్వకూడదనే ధ్యేయం తో కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు. 10 సంవత్సరాలుగా ఎన్నో కష్ట నష్టాలకు ఆర్చి కేసులకు భయపడకుండా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి యొక్కరిని కుటుంబ పెద్దగా కడుపులో పెట్టుకొని కాపాడు కుంటానని పోటీ తత్వంతో పని చేసి పరకాల నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి పరకాల మండల ఎంపీపీ స్వర్ణలత పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి నడి కూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 28 దేశాల పోటీ శ్రీ చైతన్యే మేటి

**అమెరికా ఎన్ఎస్ఎస్ స్పేస్ పోటీల్లో 11వ చాంపియన్‌గా శ్రీచైతన్య స్కూల్**

**హైదరాబాద్ ఏప్రిల్ 3 (నినాదం న్యూస్) :**అమెరికా ప్రతీ ఏటా నిర్వహించే ఎన్ ఎస్ఎస్ స్పేస్ 2024 కాంటెస్ట్ లో శ్రీచైతన్య వరుసగా పదకొండవ సారి వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. ప్రపంచంలో సుమారు 28 కు పైగా దేశాలు పాల్గొ నగా, అందులో శ్రీచైతన్య విద్యార్థులు భారతదేశాన్ని నెం.1 స్థానంలో నిలబె ట్టారు. కాంటెస్టో 3 క్యాష్ అవార్డులను బాధ్యులు ప్రకటించగా అందులో 2 క్యాష్ అవార్డులను వరుసగా రెండవ సంవత్సరం సైతం శ్రీచైతన్యే సాధించిందని సదరు విద్యాసంస్థల డైరెక్టర్ సీమ తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఘనతను ఎవరూ సాధించలేదని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేసారు. అదే విధంగా వరల్డ్ 11 ప్రైజ్ 7, వరల్డ్ 2 ప్రైజ్- 11, వరల్డ్ 3వ ప్రైజ్ 15, హానరబుల్ మెన్షన్స్ 29 ప్రాజెక్టులు కలిపి మొత్తం విన్నింగ్ ప్రాజెక్టులు 62, ఒక్క శ్రీచైతన్య మాత్రమే సాధించిందని సీమ వివరించారు. ఈ 62 విన్నింగ్ ప్రాజెక్టుల్లో 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొని విజయం సాధించారని ఆమె తెలిపారు. ఈ సంద ర్భంగా డైరెక్టర్ సీమ మాట్లాడుతూ వరల్డ్ మొదటి,ద్వితీయ,తృతీయ ప్రైజ్లలో గానీ, విన్నింగ్ ప్రాజెక్ట్ సంఖ్యలో గానీ, విజయం సాధించిన విద్యార్థుల సంఖ్య లోగాని, క్యాష్ అవార్డులలో గాని భారతదేశంతో పాటు ప్రపంచంలోనే మరే ఇతర విద్యాసంస్థ శ్రీ చైతన్య ఫలితాలకు దరిదాపుల్లో లేదని స్పష్టంచేసారు. అదేవిధంగా ఈ ఫలితాలే శ్రీ చైతన్య పాఠశాలని ప్రపంచంలోనే నెం.1 గా నిలిపాయని, దీనికి కారణమైన విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యా పకులను ఇతర సిబ్బందిని డైరెక్టర్ సీమ అభినందించారు.

### ఈవీఎంలు, వివి ప్యాట్ల మొదటి దశ

# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**వరంగల్ జిల్లా ప్రతి నిధి ఏప్రిల్ 03 (నినా దం న్యూస్):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీ ఎంలు, వివిప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి దశ ర్యాండమైజేషన్‌ను బుధవారం నిర్వహించారు. రాండమైజేషన్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ర్యాండమైజేషన్లో భాగంగా జిల్లాలోని పరకాల నియోజకవర్గానికి సంబంధించి 239 పోలింగ్ కేంద్రాలకు గాను 298 బ్యాలెట్ యూనిట్లు, 298 కంట్రోల్ యూనిట్లు, 334 వివిప్యాట్లు, అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవ ర్గానికి సంబంధించి 244 పోలింగ్ కేంద్రాలకుగాను, 305 బ్యాలెట్ యూనిట్లు, 305 కంట్రోల్ యూనిట్లు, 341 వివిప్యాట్లను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.సువిధ యాప్, పోస్టల్ బ్యాలెట్, తదితర ఎన్నికలకు సంబంధించిన అంశాలను గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్వో వై వి గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె నారాయణ, హనుమకొండ తహసిల్దార్ విజయ్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, నాయబ్ తహసీల్దార్, జె శ్యామ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ వి శ్రీనివాస్ రావు, రజినీకాంత్, మణి, శ్యామ్, నేహాల్, సయ్యద్ ఫైజుల్లా, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆమె మాటలు నాకు వెయ్యేనుగుల బలం

### సావిత్రిపై పుస్తకావిష్కరణలో చిరంజీవి



భవిష్యత్తులో మంచి నటుడివి అవుతావు' అని మెచ్చుకున్న నటి సావిత్రి మాట నాకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని అగ్రనటుడు చిరంజీవి అన్నారు. మహానటి సావిత్రి సినీ ప్రస్థానంపై సంజయ్ కిషోర్ రచించిన పుస్తకం 'సావిత్రి క్లాసిక్స్' అగ్ర కథానా యకుడు చిరంజీవి మంగళవారం సాయంత్రం దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సావిత్రమ్మ గురించి నాకు తెలిసింది చాలా తక్కువ. ఆమెతో మంచి అనుబంధం ఉన్నందుకు గర్వపడుతున్నాను. 'పునాదిరాళ్ళు'లో నాకు అవకాశం కాకతాళీయంగా వచ్చింది. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు పూర్తి కాకుం డానే నటించా. ఆ సినిమా కోసం రాజమండ్రి వెళ్తున్నప్పుడు.. నువ్వు సావిత్రమ్మ సినిమా లో నటిస్తున్నావని చెప్పడంతో సంతోషపడ్డాను. చిత్రీకరణకు ముందు ఆమెను చూశాను. ఓసారి నేను డ్యాన్స్ చేస్తూ కిందపడ్డా. అయినా సరే ఆపలేదు. అది చూసిన ఆమె.. కొన్నేళ్ల తర్వాత 'ప్రేమ తరంగాలు' కోసం పనిచేశాం. ఆమె నాకు తల్లిగా నటించారు. ఆ తర్వాత ఆమెతో నటించే అవకాశం రాలేదు. కళ్లతోనే హావభావాలు పలికించే గొప్ప నటి. ప్రపంచంలో ఆమెలా మరెవ్వరూ చేయలేరు. మా నాన్న అభిమాన నటి. అనుక్షణం ఆమెను ఆరాధిస్తుంటా'అని చిరంజీవి అన్నారు. అనంతరం సావిత్రి కుమార్తె చాముం డేశ్వరి మాట్లాడుతూ.. 'చిరంజీవి నాకు అన్నలాంటి వ్యక్తి. అమ్మకు ఒక పెద్ద కొడుకు ఉంటే ఏం చేస్తారో ఈరోజు ఆయన అదే చేశారు. పుస్తకావిష్కరణ నిమిత్తం కొన్ని రోజుల క్రితం ఇంటికి వెళ్లి ఆయన్ని కలిశా. ఆయన ఇంట్లోనే పుస్తకం విడుదల చేద్దామని చెప్పా. కానీ, ఆయన మాత్రం ఫంక్షన్ చేయాలని ఎ÷-లాన్ చేశారు. ఇంతమంది సమక్షంలో దీనిని విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని చెప్పారు. ఇదే కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ పాల్గొన్నారు. సురేఖ అడిగిన పలు ప్రశ్నలకు చాముండేశ్వరి సమాధానమిచ్చారు. అమ్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే పలు చిత్రాలు, పుస్తకాలు వచ్చాయి. 'మహానటి' గొప్ప విజయాన్ని అందుకుంది. నేటితరం యువత కూడా అమ్మ గురించి గొప్పగా చెబుతున్నారంటే ఆ సినిమా వల్లే సాధ్యమైంది. అమ్మ బాల్యం, సినిమా కెరీర్, సేవలు, మరణం ఇలా అన్నీ చూపించారు. ఆమె ఫిల్మోగ్రఫీపై ఒక పుస్తకం ఉండాలని భావించా. అలా వచ్చిందే ఈ పుస్తకం. ఇందులో కేవలం ఆమె యాక్టింగ్‌కు సంబంధించిన విషయాలు మాత్రమే ఉంటాయని అన్నారు.

# గీతాంజలి మళ్లీ వచ్చింది..ట్రైలర్ విడుదల



తెలుగు హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సిని మా నుంచి టీజర్‌తో పాటు.. ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడు దల చేశారు. ఈ ట్రైలర్ గమనిస్తే.. మొదటి పార్ట్‌లో లాగానే ఈ సినిమాలో కూడా శ్రీనివాస్ రెడ్డి దర్శకుడిగా నటిస్తుండగా.. హార్రర్ సినిమా తీద్దామని అం జలి, తన టీమ్‌తో కలిసి ఒక పాడుబడిన భవంతిలోకి వెళతారు. అయితే ఆ భవంతీలో షూటింగ్ జరుగుతుండగా.. వారికి దెయ్యాలు ఉన్నట్లు అనుకొని సంఘటనలు ఎదురవుతుంటాయి. అయితే ఆ ఇంట్లో ఉన్న మూడు దెయ్యాలు ఎక్కడివి.. వారికి ఏం జరిగింది. ఈ క్రమంలోనే అంజలి అండ్ టీమ్ ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. కామెడీ అండ్ హార్రర్ జోన ర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇతర నటీనటులు కీ రోల్స్ పోషిస్తున్నారు. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# తొలుత సమంతను వద్దనుకున్నా

### రంగస్థలంపై దర్శకుడు సుకుమార్



రామ్ చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రంగస్థలం' టాలీవుడ్ రికార్డులను ఈ సినిమా తిరగరాసింది. చిట్టిబాబుగా రామ్ చరణ్, రామలక్ష్మిగా సమంత ఇద్దరూ వారి పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు. అయితే, ఈ చిత్రంలో మొదట సమంతను వద్దనుకున్నారట సుకుమార్. ఎందుకు వద్దనుకున్నారో అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే ఆ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను కూడా పంచుకున్నారు. రంగస్థలం'లో చరణ్ అద్భుతంగా నటించాడు. ఆ పాత్రలో అతడిని తప్ప మరొకరిని ఊహించుకోలేం. ఈ విషయం తనతోనూ చాలాసార్లు చెప్పాను. మొదట ఈ చిత్రంలో సమంతను తీసుకోవాల నుకోలేదు. కొత్త అమ్మాయి అయితే బాగుంటుం దనుకున్నా. సినిమాలో హీరో, హీరోయిన్ ఇద్దరూ పెద్ద స్టార్స్ అయితే నేను సెట్‌లో మేనేజ్ చేయలేనేమో అనిపించింది. అందుకే రామ్ చరణ్ ఒక్కరు చాలు హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకుందాం అనుకున్నా. కానీ, సినిమా స్క్రిప్ట్ ప్రకారం మంచి ఆర్టిస్టు, తెలుగు వచ్చిన హీరోయిన్ కావాలి. సమంత అయితే పల్లెటూరి అమ్మాయి పాత్రకు సరిపోతుందని ఆమెను ఎంపిక చేశాను. షూటింగ్ సమయంలో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయాను. ప్రతీ సన్నివేశంలో ఆమె పలికించిన హావభావాలు అద్భుతం. అంత బాగా చేసింది. 'ఆ ఆడియో విడుదల కార్యక్రమంలోనూ నేను ఒక్కటే చెప్పా.. నేను సినిమాలు తీసినంతకాలం సమంతను తీసుకుంటూనే ఉంటానన్నా. 30 ఏళ్లు వస్తే ఆ వయసుకు తగ్గపాత్ర.. 40 వస్తే ఆ ఏజ్‌కు సరిపోయే పాత్ర.. ఇలా ఆమెకు ఎప్పుడూ అవకాశమివ్వాలని అనుకున్నాను. ఈ చిత్రంలో లిప్‌లాక్ సీన్ కూడా కథకు అవసరం కాబట్టే పెట్టాం. సినిమాను కళాత్మక దృష్టితో చూడాలి. మరోలా చూడడం పద్ధతి కాదు. సందర్భం వచ్చినప్పుడు ఒక అమ్మాయి.. అబ్బాయి చేయిపట్టుకోవడం ఎంత ముఖ్యమో.. ముద్దు పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. 2018 మార్చి 30న 'రంగస్థలం' విడుదలైంది. ఇందులో నటించిన అందరికీ మైలురాయిగా నిలిచింది.

సినిమా నినాదం

### 200 కోట్లు వసూలు చేసి

# చూపిస్తా

### ఫ్యామిలీ స్టార్ విజయ్ దేవరకొండ



రెండు వందల కోట్ల రూపాయల కలెక్షన్ సిని మా చేస్తానని చెప్పడం తప్పు కాదు. అలా చెప్పి కొట్టకపోవడం తప్పు. కానీ ఎవరు ఎన్ని అను కున్నా... రెండు వందల కోట్ల రూపాయల వసూళ్ల సినిమా చేస్తా. ఇది బలుపు, అహం కారం అనుకున్నా సరే.. అని అన్నారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ . ఆయన హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా.. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, టాలెంటెడ్ డైరెక్టర్ పరశురామ్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' 5న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోన్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండతో త్వరలో భారీ పాన్ ఇండి యా మూవీ.. దిల్ రాజు ప్లాన్ మాములుగా లేదుగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడు తూ. 'ఆరేళ్ల కిందట నా కెరీర్‌లో బి÷-గెస్ట్ బ్లాక్ బస్టర్ 'గీత గోవిందం' ఇదే డైరెక్టర్‌తో చేశాను. ఆ రోజులు వేరు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చి వరుసగా సూపర్ హిట్స్ ఇస్తున్నాడని నా గురించి మాట్లాడుకున్నారు. నా మొదటి సినిమా 'పెళ్లి చూపులు' టైమ్‌లో మీ గురించి మీరు వినాలని అనుకుంటున్న పెద్ద గాసిప్ ఏంటని అడిగితే.. నా సినిమా వంద కోట్ల రూపాయలు వసూళ్లు చేసినట్లు న్యూస్ చూడాలి అన్నాను. అది నా బి÷-గెస్ట్ డ్రీమ్ అప్పటికీ. ఆ డ్రీమ్ నా నాలుగో సినిమాకే నిజమైంది. 'గీత గోవిందం' వంద కోట్ల రూపాయల వసూళ్లు చేసింది. ఆ తర్వాత అలాంటి మూవీ నాకు దక్క లేదు. వంద కోట్ల రూపాయల వసూళ్ల సినిమా అందుకోవాలి అని చెప్పిన కుర్రాడు.. తన మరో సినిమా రెండు వందల కోట్ల రూపాయల కలెక్షన్ చేస్తుందని చెప్పాడు. కానీ అందు కోలేకపోయాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741